

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 5 మే 2024 11 పేజీలు

కరీంనగర్ పార్లమెంటులో వేడెక్కిన రాజకీయ వాతావరణం

- ఇటు సూర్యుని వేడి...అటు ప్రచార జోరు
- ప్రత్యర్థుల మధ్య మాటల తూటాలు
- పరస్పర ఆరోపణలు..ఫిర్యాదులు
- బీఆర్ఎస్ నుండి భారీగా వలసలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి బోనాల వెంకటేష్

ఒకవైపు భానుని భగ భగ.. మరోవైపు పార్లమెంట్ ఎన్నికల ప్రచార వేడితో వాతా వరణం ఒక్కసారి మారిపోయింది. కరీంనగర్ పార్లమెంటు నియోజవర్గం పరిధిలో ప్రధాన పార్టీల అభ్యర్థుల ప్రచారం విస్తృతంగా కొనసాగుతుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఒకరికొకరు మాటల తూటాలతో... సవాళ్లు.. ప్రతి సవాళ్లతో రెచ్చిపో తున్నారు. వ్యక్తిగత ఆరోపణలు చేసుకుంటూ... పరస్పరం బహిరంగ చర్చలకు... నిజనిర్థానాకు ,ప్రమాణాలు చేయడం ప్రజల్లో చర్చకు దారితీస్తున్నారు. ఇలా ఒకరి కొకరు చేసిన అభివృద్ధి ,ప్రభుత్వ హామీల అమలు, వ్యక్తిగత ఆరోపణలు చేసుకుంటు ప్రజల్లోకి వెళ్తున్నారు. ఒక అడుగు ముందుకు వేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి పై బిజెపి నాయకులు ఏకంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం అతనిపై కేసు నమోదు అవడం జరిగింది. ఇలా నాయకుల మాటలకే పరి మితం కాకుండా చేతలకు దారితీస్తుంది. ప్రత్యర్థి పార్టీ వారిని దెబ్బతీసేందుకు ఆ పార్టీలోని నాయకులను తమ పార్టీలో చేర్చుకొని రాజకీయ అలజడి సృష్టించడానికి ప్రధాన పార్టీలు చూస్తు న్నాయి. ఇదే కోవాలో కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ నుంచి దాదాపు 15 మంది కార్పొరే టర్లు, మాజీ కార్పొరేటర్లు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మరో వైపు తాజా మాజీ సర్పంచులు ,నాయకులు బిఆర్ఎస్ పార్టీ నుంచి బిజెపి పార్టీలోకి వలసలు వెళ్తున్నారు. ఇలా బిఆర్ఎస్ పార్టీకి ద్వితీయ శ్రేణి నాయ కుల సహకారం లేకుండా చేస్తున్నారు.ప్రచార గడువు సమీపిస్తుండంతో పార్లమెంట్ పరిధిలో రాజకీయ వాతావరణం వేడెక్కి ప్రత్యర్థుల మధ్య అసలైన రాజకీయ యుద్ధానికి దారి తీస్తుంది.

జిల్లా నిప్పుల కొలిమి

- 47 డిగ్రీలను చేరిన ఉష్ణోగ్రతలు
- రెడ్ అలర్ట్ ప్రకటించిన అధికారులు

సూర్య జగిత్యాల

మే నెల ప్రారంభంలోనే ఎండలు దంచి కొడుతున్నాయి. పగటి వేళల్లో ఉష్ణోగ్రతలు 47 డిగ్రీలను చేరుతున్నాయి. ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లా నిప్పుల కొలిమిలా మారగా అధికారులు రెడ్ అలర్ట్ ప్రకటించారు. తీవ్రమైన ఎండలకు తోడు శనివారం భరించలేని ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అయ్యారు. పగటి వేళల్లో బయటకు వెళ్ళాలంటేనే జంకుతున్నారు. గత మూడు నాలుగు రోజులుగా భానుడు ప్రతాపంతో జగిత్యాల జిల్లాలో 46 డిగ్రీలను దాటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. శనివారం తెల్లవారుజాము నుంచే ఉక్కపోతతో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు ప్రకటించారు. కాగా జిల్లాలో వడదెబ్బతో వెల్గటూరు ఎంఈవో, ఒక రైతు మృతి చెందారు. ఎండ తాకిడికి రహదారులు బోసిపోతున్నాయి.అత్యవసరం ఉంటే తప్ప జనం బయటకు రావడం లేదు.

2 లో

దివ్యాంగులు, వయోవృద్ధులు ఇబ్బందులు పడొద్దు

- పోలింగ్ రోజున ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలి..
- మోడల్ పోలింగ్ స్టేషన్లను ఆకట్టుకునేలా తీర్చిదిద్దండి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ఎన్నికల్లో ప్రత్యేక ఏర్పాట్లపై సమీక్ష

2 లో

సూర్య కరీంనగర్ ప్రతినిధి

SVEEP KARIMNAGAR - 2024
1950

దివ్యాంగులు, వయోవృద్ధులు ఇబ్బందులు పడొద్దు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

పోలింగ్ రోజున దివ్యాంగులు, వయోవృద్ధులు ఇబ్బందులు పడకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మోడల్ పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, దివ్యాంగులు, వయోవృద్ధులకు చేపట్టాల్సిన ప్రత్యేక ఏర్పాట్లపై శనివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్లో వీల్ చైర్ ను అందుబాటులో ఉంచాలని సూచించారు. వాలంటీర్లను నియమించుకొని వారి సహాయంతో దివ్యాంగులు, వయోవృద్ధులు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వారి కోసం వాహనాలను కూడా సమకూర్చుకోవాలని తెలిపారు. ఈ మేరకు పోలింగ్ స్టేషన్లల్లో ప్రత్యేక వసతులు కల్పించాలని, తాగునీరు, నీడ వసతి, టాయిలెట్స్, మందులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. పార్లమెంట్ పరిధిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఐదు మోడల్ పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. వీటిని అందంగా తీర్చిదిద్దాలని, ఓటర్లు ఆకట్టుకునేలా తయారు చేయాలని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లల్లో ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అంగన్వాడీ ఆయాలకు టీ షర్టులను జిల్లా కలెక్టర్ అందజేశారు.

100% ఓటు హక్కును వినియోగించుకోవాలి..

పార్లమెంట్ పరిధిలో ట్రాన్స్ జెండర్లు అందరూ 100% ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ లోని స్వశక్తి కళాశాలలో ట్రాన్స్ జెండర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న వారితో ప్రత్యేకంగా సమావేశమై ఓటు హక్కు వినియోగించుకునేలా ట్రాన్స్ జెండర్లు అవగాహన కల్పించాలని సూచించారు.

ఓటింగ్ లో ఉద్యమంలా పాల్గొనాలి..

గ్రామాల్లో స్వశక్తి మహిళలకు చాలా విలువ ఉంటుంది.. మీ మాట అందరూ తప్పకుండా వింటారు.. ప్రజలందరికీ అవగాహన కల్పించాలి.. పోలింగ్ రోజున ఉద్యమంలా ఓటు హక్కును వినియోగించుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ లోని స్వశక్తి కళాశాలలో శ్రీ సీతారామచంద్ర పరస్పర సహాయ సహకార జిల్లా సమాఖ్య ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం అయ్యారు. ఆయా కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డీపిఓ రవీందర్, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, అదనపు డీఆర్డిఓ సంధ్యారాణి, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి, వైశ్య కార్పొరేషన్లు ప్రకటించి ఈడబ్ల్యూఎస్ తూట్లు పొడుస్తున్న కాంగ్రెస్

- కాంగ్రెస్ మేనిఫెస్టో తో అగ్రవర్ణ పేదల బతుకులు ఆగం - రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఇప్పటివరకు ఎలాంటి రిజర్వేషన్స్ సౌకర్యం లేకుండా రిజర్వేషన్లకు దూరంగా ఉన్న ఆర్థికంగా బలహీనంగా ఉన్న అగ్రవర్ణ పేదల కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ డబ్ల్యూ ఎస్ 10% రిజర్వేషన్లలో రిజర్వేషన్ పరిధిలో ఉన్న ఇతర కులాలకు కూడా ఈడబ్ల్యూఎస్ కోటాలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో అవకాశం కల్పించడం అంటే అగ్రవర్ణ పేదల బతుకులు ఆగం చేయడమే అని రెడ్డి సంఘాల ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందీప్ తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రిజర్వేషన్లు లేక ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు ప్రభుత్వ అవకాశాలు దక్కడం లేదని దశాబ్ద కాలంగా చేసిన పోరాట ఫలితంగా 2019 ఫిబ్రవరిలో అప్పటి కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన ఆ అగ్రవర్ణ పేదల కోసం 10% ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లను రాజ్యాంగ సవరణ ద్వారా అమల్లోకి తీసుకువచ్చింది. దీంతో అప్పటి వరకు అందకుండా ఉన్న చాలామంది ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణ పేదలకు ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో అవకాశాలు కలుగుతున్నాయి. ప్రస్తుతం పార్లమెంటులు ఎన్నికల సందర్భంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో 10% ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లలో కూడా ఇతర కులాలకు, ఇతర మతాలకు అవకాశం కల్పిస్తామని ప్రకటించడం అంటే అగ్రవర్ణ పేదల కడుపు కొట్టి,బతుకులు ఆగం చేయడమేనని సంధి తిరుపతిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత రెడ్డి, వైశ్య, కమ్మ కార్పొరేషన్ లు ప్రకటన చేయడంతో పేదలు వర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీకి మద్దతు ఉండాలని నిర్ణయించుకుంటే, కాంగ్రెస్ పార్టీ నెత్తి మీద చేయి పెట్టి నోట్లో కాకరకాయ పెట్టినట్టుగా ఆ సంతోషం మూడు నాల్ల ముచ్చటగా మారింది. అగ్రవర్ణ పేదల కోసం ప్రకటించిన కార్పొరేషన్లు ప్రకటనలకే మాత్రమే పరిమితమై, అమలవుతున్న ఈడబ్ల్యూఎస్ కోటకు తూట్లు పడేవిధంగా మేనిఫెస్టో పెట్టడం అనేది దుర్మార్గం అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉపాధి, ఉద్యోగ రంగాలను నిర్లక్ష్యం చేసిన మోడీ ప్రభుత్వం

- ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకటనారాయణ

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ఉపాధి,ఉద్యోగ విద్య, వైద్యం మొదలగు సామాజిక రంగాలను నిర్లక్ష్యం చేసిన మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించే రోజులు ఆసన్నమైనావని ఆచార్య కూరపాటి వెంకటనారాయణ పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ ఆచార్య కూరపాటి వెంకట నారాయణ మాట్లాడుతూ ప్రజా పాలనను అమలు చేసే ప్రభుత్వాలను ఎన్నుకోండి అని ప్రముఖ ఆర్థిక సామాజికవేత్త తెలంగాణ ప్రజా సంఘాల రాష్ట్ర కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ తెలంగాణ ప్రజలకు ముఖ్యంగా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కుబేర్లకు ధనురాశులు సమకూర్చుతూ దేశంలో 162 మంది బిలియనీర్స్ అవతరింపజేసిన కీర్తి మోడీ ప్రభుత్వానికే దక్కుతుందని అభిప్రాయపడ్డారు. 10శాతం జనాభా కూడా లేని ధనవంతులకు దేశ సంపదలో 72శాతం సమకూర్చిన ప్రధాని మోడీ. ప్రతి వార్షిక సంవత్సర ఆదాయంలో కేవలం ఒక్క శాతం ప్రజలు ఉన్న ధనవంతులకు 25 శాతం ఆదాయం దక్కుతున్నా, దేశం వెలిగిపోతున్నదని, ప్రకాశిస్తున్నదని దంబాచారం చేయడం పేద ప్రజలను అగౌరవపరచడమేనని ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ ఎద్దేవా చేశారు. ఉప్పు మీద ,పప్పు మీద, నిత్యవసర వస్తువులు పెట్రోల్ డీజిల్ మీద వేసిన జిఎస్టి కారణంగా చిరు వ్యాపార వ్యవస్థలు అన్ని విధ్వంసంకు గురి అయినాయి. మోడీ పాలనలో అదానీ,అంబానీ వేదాంత మొదలగు ధనవంతులకే ప్రయోజనాలు జరిగే విదంగా మేలు చేస్తున్నారని ఆవేదన వెలుబుచ్చారు. సమాజ అభివృద్ధికి తోడ్పడే విద్య ,వైద్య ఉపాధి ఉద్యోగ రంగాలను మోడీ పాలనలో నిర్వీర్యం చేయడం జరిగిందని వేలాది డిగ్రీ కళాశాలల్లో 450 పైగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు గత పది సంవత్సరాల నుండి కేంద్రం ఒక్క చిల్లి గవ్వ కూడా చెల్లించకపోవడం వల్ల విద్యాసంస్థలు మూసివేతకు సిద్ధంగా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు విద్యాలయాలకు లక్షల రూపాయల ఫీజులు చెల్లించి పట్టాలు పొందిన యువతి,యువకులకు ఉపాధి,ఉద్యోగాలు లభించని దేశాన్ని సంపన్న దేశంగా ఏవిధంగా అంటారని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రజాసంఘాల జేఏసి వైస్ చైర్మన్, పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ప్రతి దశాబ్దానికి ఒకసారి జనాభా లెక్కలు చేసే విధానాన్ని కూడా మోడీ ప్రభుత్వం నిలిపివేసిందని దుయ్యబట్టారు. పేద వర్గాల యొక్క సామాజిక ,ఆర్థిక స్థితిగతులను తెలియజేసే జనాభా లెక్కలు ఉద్దేశపూర్వకంగానే కుట్రపూరితంగానే మోడీ ప్రభుత్వం ఆపివేసిందని దానికి మోడీ సమాధానం చెప్పాలని కోరుతున్నాం. జనగణన చేయని మోడీకి జనగణమన పాడే రోజులు దగ్గర పడ్డాయని మల్లేశ్వర్ అభిప్రాయపడ్డారు. ఈ విలేకరుల సమావేశంలో డాక్టర్ నీలం సంపత్ కుమార్, డాక్టర్ ఎదులాపురం తిరుపతి, డాక్టర్ వంగాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

జిల్లా నిప్పుల కొలిమి

(మొదటి పేజి తరువాయి)

ఉదయం 10 గంటల నుండి భానుడి భగ, భగతో పాటు భరించలేని ఉక్కపోత తో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పగటిపూట ప్రజలు బయటకు రావాలంటే బెంబేలెత్తి పోతున్నారు. జిల్లాలోని ధర్మపురి మండలం నెరేళ్లలో 46.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. దీనితో పాటు 10 ప్రాంతాల్లో రెడ్ అలెర్ట్ జారీ చేసిన ప్రభుత్వం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వ్యాపారాలపై ఎండ ప్రభావం

ఎండల తీవ్రతకు ప్రజలు బయటికి రాకపోవడంతో పలు వ్యాపారాలు మందకోడిగా కొనసాగుతున్నాయి. పగటి వేళల్లో రోడ్లు నిర్మానుష్యంగా మారడంతో చాలా వరకు వ్యాపారస్తులు మధ్యాహ్నం వేళల్లో దుకాణాలు మూసివేసి ఇండ్లలోనే సేద తీరుతున్నారు. బానుడి ప్రభావంతో ఉదయం 10 దాటితే వ్యాపారాలు కొనసాగడం కష్టంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు. సాయంత్రం 6 తర్వాత ప్రజలు బయటికి వచ్చినప్పటికీ గ్రామీణ ప్రాంతాల ప్రజలపై ఆదారపడి నడిచె పలు వ్యాపారాలకు మాత్రం కోలుకోలేని దెబ్బ తగులుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురిసే వరకు ఎండ వేడిమిని భరించక తప్పదని, అప్పటి వరకు వడ దెబ్బ భారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

అనుమతుల్లేని కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలి

- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

జిల్లా కేంద్రంలో ఎటువంటి అనుమతులు లేకుండా కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తు నిరుద్యోగులతో కోచింగ్ సెంటర్ నిర్వహకులు చేలగాటం ఆడుతున్నారని అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలో విచ్చలవిడిగా కోచింగ్ సెంటర్లు ఎటువంటి అనుమతులేకున్న నేలకొల్పి సరైన సౌకర్యాలు కల్పించకుండ అంబేద్కర్ స్టేడియాన్ని అడ్డగా చేసుకోని నిరుద్యోగుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు సరైన ఫ్యాకల్టి ఆకమ్మడేషన్ లేకుండ ఇరుకిరుకు గదుల్లో బోధించుతూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అదేవిధంగా కోచింగ్ సెంటర్ల కనుగుణంగా హాస్టల్ ఏర్పాటు చేసి డబ్బులే కాకుండా విద్యార్థుల యొక్క సర్టిఫికెట్లను కూడా లాక్కొని పెట్టుకుంటున్నారని ఉద్యోగం వస్తే ఒక రేటు రాకపోతే ఒక రేటు అంటూ నిరుద్యోగ తీవ్రతను ఆసరా చేసుకుని నగరంలోని ఇనిస్ట్యూట్ సెంటర్లు నిరుద్యోగులతో చెలగాటమాడుతున్నారన్నారు. తనిఖీలు నిర్వహించాల్సిన అధికారులు ప్రైవేటు కోచింగ్ ఇన్స్టిట్యూట్లో దగ్గర డబ్బులు దండుకొని గాలికి బెదిరిస్తున్నారు. ఇకనైనా కోచింగ్ సెంటర్లపై తనిఖీలు నిర్వహించిన బాధ్యతగా వివరించాలన్నారు అదేవిధంగా కోచింగ్ సెంటర్ నిర్వాహకులపై ఐటి దాడులు చేయాలని డిమాండ్ చేశారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన బండి సంజయ్

సూర్య, చొప్పదండి

ఇటీవల వడ దెబ్బతో మరణించిన వారి కుటుంబ సభ్యులను బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ బిజెపి ఎంపి అభ్యర్థి బండి సంజయ్ శనివారం పరామర్శించారు. చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన రైతు ఐతరవేణి రాజేశం వడ్ల కొనుగోలు కేంద్రం వద్ద వడ దెబ్బ తగిలి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. రాజేశం కొడుకు, కూతురు చదువు కోసం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అలాగే ఆర్నకొండ కు చెందిన భోగ లత వడ దెబ్బ తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సైతం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు మావురం సుదర్శన్ రెడ్డి,ఎంపిటిసి ఫోరమ్ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణా రెడ్డి, మాజీ సర్పంచ్ బత్తిని బుచ్చయ్య,మాజీ ఉప సర్పంచ్ భైరగోని కిట్టు గౌడ్,గొల్ల గట్టయ్య, మొగిలి మహేష్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వందసార్లు రాజ్యాంగాన్ని మార్చిన కాంగ్రెస్ నేతలారా....

- మరి మిమ్ముల్ని ఎన్నిసార్లు చెప్పుతో కొట్టాలో చెప్పండి - నేను పక్కా లోకల్... గరీబోళ్ల బిడ్డను

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోబెల్స్ వారసుడు - కొత్తపల్లి బహిరంగ సభలో బండి సంజయ్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గోబెల్స్ వారసుడు. పచ్చి అబద్దాలు నిజమంటూ పదేపదే నమ్మించేందుకు కుట్రలు చేస్తున్నడు. రిజర్వేషన్ల రద్దు చేయబోతోందంటూ బీజేపీ పై విష ప్రచారం చేస్తున్నడు. లౌకిక పదాన్ని తొలగిస్తామన్నందుకు రాజ్యాంగాన్నే మార్చబోతున్న బీజేపీ నేతలను ఏ చెప్పుతో కొట్టాలని అంటున్నడు.. నేనడుగు తున్నా... 50 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో వంద సార్లకుపైగా రాజ్యంగాన్ని మార్చిన కాంగ్రెస్ నేతలను ఎన్నిసార్లు చెప్పుతో కొట్టాలి?' అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఫోన ట్యాపింగ్ సొమ్ముతో కరీంనగర్ లో కార్పొరేటర్లను సంతలో పశువుల్లా కొంటున్నారని ధ్వజమెత్తారు. ఒక్కో కార్పొరేటర్ కు 20 లక్షల రూపాయలిస్తే..అందులో రూ.5 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ చేసినట్లు చర్చ జరుగుతోం దన్నారు. తక్షణమే బ్యాంకు లావాదేవీలపై విచారణ చేపట్టడంతోపాటు డబ్బు తీసుకున్న, ఇచ్చిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు కొత్తపల్లిలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ కు వేలాది మంది హాజరయ్యారు. ఈ మీటింగ్ కు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, వాసాల రమేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్ చేసిన ప్రసంగంలో మాట్లా డుతూ నేను పక్కా లోకల్. మీరు తయారు చేసిన కార్యకర్తను. మీకు కష్టమొస్తే అండగా ఉన్నా. మీ కోసం పోరాటాలు చేసిన. కరీంనగర్ అభివృద్ధి కోసం రూ.12 వేలు కోట్లు తీసుకొచ్చన. మరి కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్య ర్థులు మీకోసం ఎన్నడైనా పనిచేశారా? వాళ్లు నాన్ లోకల్. ఎన్నడైనా పోరాటాలు చేశారా? కాంగ్రెస్ పొరపాటున గెలిస్తే రైతులకిచ్చే ఎరువుల సబ్సిడీని ఎత్తేస్తారు. తద్వారా ఎకరాకు రూ.20 వేల భారం రైతులపై పడే ప్రమాదం ఉంది. కొత్తపల్లిలో పేదలు కట్టుకోవడానికి జాగా లేదట... రైతుల భూమిని తీసుకుపోయి ఇతర వర్గం వాళ్లకు ఇచ్చిన ప్రభుత్వంపై పోరాడి కోర్టుకు పోయి విజయం సాధించిన పార్టీ బీజేపీ అని అన్నారు.రాష్ట్రంలో ఏ సర్వే చూసినా బీజేపీ గెలుస్తుందని రిపోర్టులు రావడంతో సీఎం రేవంత్ రెడ్డి బెంబేలెత్తి పచ్చి అబద్దాలను ప్రచారం చేస్తున్నడు. రేవంత్ రెడ్డి గోబెల్స్ వారసుడు. బీజేపీపై విషం కక్కుతున్నడు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదంటే మాత్రం మాట్లాడరు.. గట్టిగా నిలదీస్తే... నన్ను గుండు గాడు అంటూ హేళన చేస్తున్నడు.. గాడిద గుడ్డు చూపిస్తున్నడు. నాకు గుండు ఉంటే నీకేం నొప్పి? ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయవు? తులం బంగారం ఇస్తానన్నవ్ ఏది? నెలనెలా మహిళలకు రూ.2500లు ఇస్తానన్నవ్. వడ్లకు రూ.500 బోనస్ పేరుతో ఎకరాకు రూ.14 వేల రూపాయలు ఇస్తానన్నవ్. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తానన్నవ్? ఇల్లు లేని వాళ్లకు జాగాతోపాటు రూ. 5లక్షలు ఇస్తానన్నవ్. విద్యార్థులకు రూ.5 లక్షల కార్డు ఇస్తానన్నవ్. వీటిపై చర్చించ కుండా... గాడిద గుడ్డు పేరుతో రేవంత్ రెడ్డి చేస్తున్న డ్రామాలను ప్రజలు గుర్తించాలని కోరారు.దేవుడిని తలిచి కొలిచే కోట్లాది మంది భక్తులను అవమానించినట్లే%ా%కేసీఆర్ బలుపు ఎక్కి మాట్లాడుతున్నడు. ఇతర వర్గం జనాల ముందు దేవుడి తీర్థ ప్రసాదాలను, అక్షింతలను అవమానిస్తున్నడు. తీర్థ ప్రసాదాలతో కడుపు నిండుతదా? అని వాగుతున్నడని అన్నారు. ఇయాళే తెలిసింది.. కాంగ్రెసోళ్లు చర్చించు కుంటున్నరు. నిన్న కాంగ్రెస్ లో చేరిన కార్పొరేటర్లకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయ లిచ్చారట. మరో రూ.15 లక్షల నగదు చేతికి అందజేశారట. ఆ డబ్బులను నేరుగా బ్యాంకు ఖాతాల్లోనే వేశారట. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు వియ్యంకుడి ద్వారానే బేరసారాలు జరిగాయట. ఫోన్ ట్యాపింగ్ సొమ్మునే ఆ కార్పొరేటర్ల ఖాతాలో వేశారట... నేను ఈ సందర్భంగా ఎన్నికల కమిషన్ ను కోరుతున్న. కరీంనగర్ లోని కాంగ్రెస్ నాయ కులు, వాళ్ల బంధువులకు సంబంధించిన బ్యాంకు ఖాతాల్లో 5 లక్షల పైబడి జరిగిన లావాదేవీల జాబితాను తెప్పించుకుని విచారణ జరపాలి. వాళ్లపై కేసులు పెట్టి విచారణ జరపాల్సిందేనని అన్నారు.మీ కోసం పోరాటాలు చేసిన. భార్యాపిల్లలకు దూరమై పనిచేస్తున్నం. కాళ్లు అరిగేలా పాదయాత్ర చేసిన. మీరు ఓట్లేయకపోతే... 'మీరు కొట్లాడిన పేదలు, ప్రజలు మీకు ఓటేయకపోతే.. మీరెందుకు పోరాడి నట్లు'అని నా భార్యాపిల్లలు ప్రశ్నిస్తే నేను ఏం సమాధానం చెప్పాలో ఆలోచించండి... నాకు ఓటేయడం ద్వారా పోరాడే వాళ్లకు బలమివ్వండి. మీరు ఓటేస్తే ఎంపీగా గెలిచి మోదీని ప్రధాని చేసే అవకాశమివ్వండని కోరారు.

అంబేద్కరును ఎన్నికల్లో రెండుసార్లు ఓడించిన కాంగ్రెస్ పార్టీ...

-రిజర్వేషన్లపై మతిభ్రమించి మాట్లాడుతున్న రేవంత్.. -6న జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రాక

-పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్..

సూర్య-పెద్దపల్లి టౌన్౦

భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కరుకు వెన్నుపోటు పొడిచి ఎన్నికల్లో రెండుసార్లు ఓడించిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పెద్దపల్లి బిజెపి అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ దుయ్యబట్టారు. 6న భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పెద్దపల్లిలో పాల్గొనే బహిరంగ సభాస్థలి ఏర్పాట్లను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కుల సురేష్ రెడ్డితో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ, రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను తూట్లు పొడిచిన కాంగ్రెస్ బిజెపి పై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటిని అమలు పరిచడంలో ఘోరంగా విఫలం అయ్యిందని, దీంతో రిజర్వేషన్ల పేరుతో ప్రజలను, ముఖ్యంగా దళితులను తప్పుదోవ పట్టిస్తున్నదని వ్యాఖ్యానించారు. మహిళలకు ఇస్తానన్న రూ.2,500 భృతి ఎక్కడని, రైతుల రుణమాఫీ ఎప్పుడని, తులం బంగారం ఎప్పుడిస్తావని, ఉద్యోగ కల్పన మరిచిపోయావా అని ఆయన ప్రశ్నించారు. నిరాధారమైన ఆరోపణలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని కాంగ్రెస్ నాయకులకు హితవు పలికారు. ఎన్నికలు ముగిసిన తర్వాతైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ నాయకులను గ్రామాల్లో తిరగనీయబోమని హెచ్చరించారు.

కమలంపువ్వు జెండా ఎగురేస్తాం..

ప్రజలంతా ఇప్పటికే కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని, పెద్దపల్లి నియోజకవర్గంలో 2లక్షల 50వేల ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసిన శ్రీనివాస్, 4వందల స్థానాలతో మరోసారి నరేంద్రుడు ప్రధాని కాబోతున్నాడన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నాడు ఉదయం 11లకు పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగే జెపి నడ్డా బహిరంగ సభను విజయవంతం చేయాలని, పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మునిసిపల్ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్, శిలారపు పర్వతాలు, తంగెడ రాజేశ్వరరావు, రాజం మహంత క్రిష్ణ, దాడి సంతోష్, ఎర్రోళ్ళ శ్రీకాంత్, ఉప్పు కిరణ్, ఉయ్యంకర్ సాయి, ఠాకూర్ సతీష్ సింగ్, వేల్పుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ కమిటీ సభ్యునిగా ములుగురి సదానందం

సూర్య జమ్మికుంట

కాంగ్రెస్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ, కరీంనగర్ పార్లమెంటరీ కోఆర్డినేటర్స్ గా ములుగురి సదానందను నియమించారు . తన నియామకానికి సహకరించి, నమ్మకం ఉంచినదుకు సదానందం కృతజ్ఞతలు తెలిపారు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో క్షేత్ర స్థాయి లో కాంగ్రెస్ కార్యకర్తలు సమస్యలు, పరిష్కరిస్తూ కొత్త, పాత కార్యకర్తల ను సమన్వయ పరుస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు గెలుపుకోసం కృషి చేస్తాం అని కాంగ్రెస్ పార్టీ బి -బ్లాక్ అధ్యక్షులు మోలుగూరి సదయ్య తెలిపారు తన నియామకానికి సహకరించిన నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు

వడ దెబ్బతో వృద్ధుడి మృతి

సూర్య, జమ్మికుంట రూరల్



వడదెబ్బ తాకిడిని తట్టుకోలేక వృద్ధుడు మృతి చెందిన సంఘటన జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన బండి రాజమల్లు (75) అనే వృద్ధుడు వడదెబ్బ సోకి అనారోగ్యానికి గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.

నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

సూర్య, జమ్మికుంట రూరల్

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పల్లకొండ మైసయ్య గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందారు. కుటుంబం ఆర్థిక సంక్షోభంలో పడటంతో తమ కుమారుడు పల్లకొంద సదయ్య బ్రతుకు తెరువు కోసం వలస వెళ్లి జీవనం కొనసాగిస్తున్నారు. ఆదివారం మృతుడు మైసయ్య సంవత్సరికం కోసం నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేసి అండగా నిలిచి చేయూతను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడు మైసయ్య మడిపల్లి గ్రామంలోని అన్ని కులాల, అన్ని మతాల ప్రజలతో కలివిడిగా ఉండేవారని, ఆయన మృతి చెందడం బాధాకరమని అన్నారు. ఆయన మరణించిన సమయంలో తమకు తెలియకపోవడం చేత వారి కుటుంబానికి అండగా నిలవలేకపోయానని తెలిపారు. సమాజంలో ఇలాంటి నిరుపేద బిడ్డలను ఆపదలో ఉన్నప్పుడు ఆదుకుంటూ మానవత్వం చాటుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంగారపు మహేష్, మాడపాటి సురేష్, లోకిని శ్రీనివాస్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు వీణవంకలో కార్యకర్తలతో కేసీఆర్ సమావేశం

సూర్య, వీణవంక

తెలంగాణ మాజీ సీఎం కేసిఆర్ శనివారం రాత్రి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గృహంలో బస చేసి ఆదివారం వీణవంక మండల కార్యకర్తలు, ప్రజలతో సమావేశం కానున్నారని వీణవంక జడ్పీటీసీ మాడ వనమాల - సాధవా రెడ్డి తెలిపారు. కావున నేడు వీణవంక మండల అన్ని గ్రామాల ముఖ్య కార్యకర్తలు మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి సమావేశంకు ప్రజలు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

హెూం ఓటింగ్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

సూర్య, హుజురాబాద్ రూరల్

హుజురాబాద్ మండలం జూపాక గ్రామంలో జరుగుతున్న హెూం ఓటింగ్ ను శనివారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటింగ్ తీరును ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అంధురాలు కనకలక్ష్మి తన ఓటు హక్కును వినియోగించుకోగా ఆమెతో మాట్లాడారు. ఎన్నికల సంఘం అందరికీ ఓటు హక్కు కల్పించే ఉద్దేశంతో ఇంటి వద్దకే ఓటు అనే పద్ధతిని ప్రవేశపెట్టిందని, ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో రమేష్ బాబు, తహశీల్దార్ విజయ్ కుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
జగిత్యాల
ఆదివారం 5 మే 2024

హెూమ్ ఓటింగ్ సద్వినియోగం చేసుకోవాలి

- సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్

సూర్య జగిత్యాల

ఇంటి నుంచి బయటకు రాలేని వృద్ధులు,దివ్యంగుల కోసం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారులు ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినందున సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ కోరారు.శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ జిల్లా కార్యాలయం కౌన్సెలింగ్ కేంద్రంలో ఆయన మాట్లాడారు. తమ అసోసియేషన్ ప్రతినిధులము హెూమ్ ఓటింగ్,ఓటు హక్కు వినియోగం పై అవగాహన సమావేశాలు నిర్వహించి ఓటర్లలో చైతన్యం కల్గించిన విషయం గుర్తు చేశారు.జిల్లాలో 85 ఏళ్ల పైబడిన వృద్ధులు,40 శాతం పైబడిన

అంగవైకల్యం గల వారు హెూమ్ ఓటింగ్ కోసం అర్హులైన 849 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు.జిల్లాలో ఇంటి నుంచే ఓటు హక్కు సౌకర్యం ఈ మే నెల 3 నుంచి ఎన్నికల అధికారులు ప్రారంభించగా 6వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా హెూం ఓటింగ్ కోసం 36 బృందాలను జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేశారని, తొలి రోజు 320 మంది వినియోగించుకున్నారని చెప్పారు.జగిత్యాల నియోజకవర్గంలో 374 మంది,కొరుట్ల నియోజకవర్గంలో 216 మంది,ధర్మపురి నియోజకవర్గంలో 259 మంది అర్హులుగా గుర్తించారని ,ఈ నెల 6 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది మొదటిసారి ఇళ్లకు వెళ్ళినప్పుడు దరఖాస్తు చేసుకున్న వారు లేక పోతే ఈ నెల 8న మరో అవకాశం ఇస్తారని సద్వినియోగం చేసుకోవాలని హెూం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారి సమాచారం కోసం హరి ఆశోక్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విష్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పి.ఆశోక్ రావు, సత్యనారాయణ, కోశాధికారి వెలుముల ప్రకాష్ రావు, పట్టణ అధ్యక్షుడు పి.సతీశ్ రాజ్, ఉప్పుగల్ల మురళీదర్,బోబ్బాటి కరుణ,జిల్లా,డివిజన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బందికి వసతులు కల్పించాలి

- పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

సూర్య జగిత్యాల

ఈనెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ ఉపాధ్యాయులకు అవసరం ఉన్న అన్ని సదుపాయాలని కల్పించాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు కు పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి, బోయిన్పల్లి ఆనందరావు వినతి పత్రం అందజేశారు. అధిక ఉష్ణోగ్రతల దృష్ట్యా రిసెప్షన్ సెంటర్లలో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ప్రతి కౌంటర్లో ఉన్న సిబ్బందికి సరిపడా కూలర్లు అమర్చాలని, ఎన్నికల సిబ్బందిని పోలింగ్ స్టేషన్లో తీసుకెళ్లే వాహనాలు ఎక్కువ సంఖ్యలో అందుబాటులో ఉంచాలని, రిసెప్షన్ సెంటర్లో ఉద్యోగ ఉపాధ్యాయులకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని అలాగే ప్రతి పోలింగ్ స్టేషన్లో తప్పనిసరిగా కూలర్లు %�oడ% చల్లని త్రాగునీరు అందుబాటులో ఉండే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ రాంబాబు ని వారు కోరారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

బీడీ కార్మికులకు పెరిగిన కరువుబత్యం చెల్లించాలి

సూర్య- కోరుట్ల

తెలంగాణ రాష్ట్రంలోని ఎనిమిది లక్షల మంది బీడీ కార్మికులకు గత నెల ఏప్రిల్ నుండి పెరిగిన కరువు బత్యం చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుతారి రాములు బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యులకు కోరారు. శనివారం సి ప్రభాకర్ భవన్లో మాట్లాడుతూ బీడీ కార్మికులకు ప్రతి సంవత్సరం కు ఒక్కసారి ఏప్రిల్ నెలలో బీడీ వర్కర్స్ యూనియన్ చేసుకున్న ఒప్పందం ప్రకారం వినిమయ ధరల పెరుగుదల సూచిక పాయింట్ల ప్రకారం 2023 జనవరి నుండి డిసెంబర్ నెల వరకు కార్మికులకు అదనంగా కూలి పై రూపాయలు 11.30 పైసలు పెంచబడిందన్నారు . దీని ప్రకారం ఒక 1000 బీడీలకు చుట్టినందుకు కూలి 232 రూ నుండి 245 రూపాయలకు పెరిగింది అన్నారు. ఈ పెరిగిన కరువు బత్యం(%ఎణూ%) ఏప్రిల్ నెల నుండి బీడీ కార్మికులకు చెల్లించాలని కోరారు . అలాగే గత నెలలో ముగిసిన వేతన ఒప్పందం కొరకు డిమాండ్ నోటీసులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బీడీ యజమానులకు ఇచ్చినట్లు తెలిపారు. ఇంతవరకు కూడా చర్చలకు పిలువ లేదన్నారు. ఈనెల 15 తర్వాత సమ్మె నోటిస్ ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బీడీ కార్మిక సంఘం నేతలు కొక్కుల శాంత, ఎండి ముక్రం, చెన్న విశ్వనాథం, ఎన్నం రాధ ,బాగమ్మ, అనసూయ, ఎండి ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసింది మోదీ ప్రభుత్వం

సూర్య -కోరుట్ల

కేంద్రంలో మోడీ సర్కార్ ఏర్పడ్డ తర్వాత సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తానని పది సంవత్సరాలు అయినా ఇప్పటికీ ఇవ్వకుండా యువతను మోసం చేసిందని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు సదుల వినయ్ శనివారం అన్నారు.ఎన్ ఎస్ యు ఐరాష్ట్ర అధ్యక్షులు , ఎంఎల్సి బల్మూరి వెంకట్ , రాష్ట్ర ఇంఛార్జి మహమ్మద్ ఫహాద్ , ప్రతిక్ సింగ్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని పివీ నర్సింహారావు వెటర్నరీ కాలేజ్ ఆవరణలో మహబ్బత్ కి దుకాణ్ కార్యక్ర మాన్నీ ప్రారంభించి యువ న్యాయ్ పాత్రలని విద్యార్థులకు అందచేసి అనంతరం వినయ్ మాట్లాడుతూ బీజేపీ నరేంద్రమోదీ సంవత్సరానికి ఇస్తా అని చెప్పిన 2 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేసి ,పది సంవత్సరాలు 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేసిన తీరును వివరిస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే యువతకు కలిగే ప్రయోజనాలను తెలపడం జరిగింది, కాంగ్రేస్ ప్రభుత్వం దేశంలో ఏర్పడితే విద్యార్థి,నిరుద్యోగులకి, మరియు దేశ ప్రజలకి ఎమ్ చేస్తారు అనే అంశాల పైన చర్చించడం జరిగింది. యువకులందరు కచ్చితంగా కాంగ్రేస్ ఎంపీలని గెలుపించుకోవలనే గట్టి నిశ్చయంతో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహ ఆదక్షులు విజయ్ పటేల్ ,జిల్లా ఉపాధ్యక్షుడు శివ మేట్రపెల్లి పట్టణ అధ్యక్షుడు షేర్ భారత్ కోరుట్ల అసెంబ్లీ కార్యనిర్వాహ ఆదక్షులు గడ్డల భారత్ మల్లాపూర్ మండల అధ్యక్షుడు నరేష్ అబ్దుల్ జాకిర్ పాల్గొన్నారు.

జగిత్యాల, బాల్కొండ కో ఆర్డినేటర్ గా సుజీత్ రావు..

సూర్య మెట్పల్లి:-

లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని బాల్కొండ, జగిత్యాల నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కో ఆర్డినేటర్ గా కల్వకుంట్ల సుజీత్ రావు ను నియమిస్తూ టీపీసీసీ అధికార ప్రతినిధి మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీచేశారు.తన నియామకానికి కృషి చేసిన టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి సుజీత్ రావు కృతజ్ఞతలు తెలిపారు.

వడదెబ్బతో రైతు మృతి

సూర్య బీర్పూర్

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం మంగేల గోందు గూడెం గ్రామానికి చెందిన కొమురం సోము (58) అనే రైతు శనివారం వడ దెబ్బతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కొమురం సోము తన వ్యవసాయ పొలం భూమిలో ఉదయం నువ్వు కోయడానికి వెళ్లి తిరిగి మధ్యాహ్నం ఇంటికి చేరుకున్నాడు. నీరసంగా ఉందంటూ పడుకున్నాడు. ఇంతలోనే భార్య నీళ్లు తాగుమని లేపేసరికి చనిపోయి ఉన్నాడని తెలిపారు. ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని ఆదివాసి నాయకులు కోరుతున్నారు.

పారిశుద్ధ కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ

సూర్య- కోరుట్ల

పట్టణంలోని మున్సిపల్ కార్యా లయ ఆవరణలో శని వారం మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని పారిశుద్ధ కార్మికులకు, వాటర్ సప్లై కార్మికులకు , ఎలక్ట్రికల్ వర్కర్స్ కు ఓ ఆర్ ఎస్పాకెట్స్ ని పంపిణీ చేయడం జరిగింది. అలాగే ఇంజనీరింగ్ సెక్షన్ లో పని చేసే వాటర్ సప్లై సిబ్బందికి చల్లటి నీటి క్యాన్లను పంపిణీ చేయడం జరిగింది. దీనిని ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున పారిశుధ్య కార్మికులు, వాటర్ సప్లై, ఎలక్ట్రికల్ కార్మికులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ తమ విధులు నిర్వహించాలని తెలియజేస్తూ వారికి ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ గజానంద్, మున్సిపాలిటీ సిబ్బంది , పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాల నివారణకు భద్రతా ప్రమాణాలు

- మెట్ పల్లి డీఈ తిరుపతి

సూర్య కోరుట్ల టౌన్

ఉన్నతమైన భద్రతా ప్రమాణాలు పాటిస్తే విద్యుత్ ప్రమాదాలను నివారించి విలువైన ప్రజల ప్రాణాలు పరిరక్షించవచ్చని మెటుపల్లి డీఈ తిరుపతి అన్నారు.విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం కోరుట్ల స్టార్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్మికుల అవగాహన సదస్సులో డీఈ పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయిలో పనిచేసే కార్మికులు హెల్మెట్, సేఫ్టీ బెల్ట్ ధరించి, ఎర్త్ డిశ్చార్జ్ రాడ్ వేసుకొని పనికి ఉపక్రమించాలని కోరారు. తను పని చేయవలసిన ఫీడర్ పై సరియైన లైన్ క్లియర్ తీసుకోవాలని,రెండు ఫీడర్ల క్రాసింగ్ లు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. తోటి ఉద్యోగులతో సమన్వయంతో పని చేయాలని కోరారు. వినియోగదారులను జాగృతం చేసే బాధ్యత విద్యుత్ ఉద్యోగులు తీసుకోవాలని అన్నారు. రైతులు వ్యవసాయ పంపు సెట్లకు ఫైబర్ బాక్స్ లు అమర్చుకోవాలని,ఇంటి ఆవరణలో బట్టలు ఆరవేయడానికి దండెము కొరకు జీఐ వైరు వాడవద్దని,తడిబట్టలకు ఇన్సులేషన్ పాడై పోయిన వైరింగ్ తగిలితే షాక్ వల్ల మరణం సంభవిస్తుందని ఇందుకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎవరైనా షాక్ గురైతే రక్షించాలన్న ఆత్రుతతో తాకరాదని,ఏదైనా కర్ర సహాయంతో విడదీయాలని సూచించారు.రైతులు తమ పంటలను అడవి పందుల బారి నుండి రక్షణ కొరకు అక్రమంగా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే

నేరమని, చేపల వేటకు కరెంటు వాడవద్దని, అలాంటి సంఘటనలు దృష్టికి వస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. మనుషులు,మూగ జీవాల ప్రాణాలు చాలా విలువైనవని ఉద్బోధించారు. ఈసదస్సులో ఏడీఈలు అంజనేయరావు, రఘుపతి,ఏ ఈ లు సబ్ ఇంజినీర్లు కార్మిక నాయకులు విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.



పెద్దపల్లి పట్టణ వ్యాపారులకు అండగా ఉంటా...

-ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సూర్య-పెద్దపల్లి టౌన్

పెద్దపల్లి పట్టణ వ్యాపారులకు తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో శుక్రవారం సాయంత్రం పెద్దపల్లి కిరాణా మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దపల్లి కిరాణా మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకార ప్రతిజ్ఞ చేయించారు. అధ్యక్షులుగా కొమురవెల్లి జయప్రకాష్, ఉపాధ్యక్షులుగా ప్రదీప్ లోయ, దీపారాం మాలి, ప్రధాన కార్యదర్శిగా తాటిపెల్లి సతీష్, జాయింట్ సెక్రటరీగా యెల్లంకి సునీల్, కోశాధికారిగా కేశెట్టి రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ స్ గా బజ్జూరి సురేష్, కాసనగొట్టు వినయ్, ప్రచార కార్యదర్శిగా బొల్లబత్తుల సతీష్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా కేశెట్టి కృష్ణ, పైడ ప్రవీణ్, రావికంటి రాజు, రజినీకాంత్ రెడ్డి, పెద్ది శబరి నాథ్, సయ్యద్ యూనుస్, సయ్యద్ ముజాహిద్, సముద్రాల శ్యామ్, కొల్లూరి శ్రీనివాస్, నీరుమల్ల ప్రవీణ్ అవ్వ సందీప్, మంచాల సతీష్, ఎండి షకిల్, జి. రాజు, శ్రీనివాస్ లు పదవి స్వీకార ప్రమాణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ పెద్దపల్లి కిరాణా మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం రెండు సంవత్సరాలు పనిచేస్తుందని అన్నారు. పదవి రావడం వల్ల సంతోషం కంటే బాధ్యత పెరుగుతుందని అన్నారు. సొంత పనులు పక్కకు పెట్టి, సంఘం కోసం పనిచేయవలసి ఉంటుందన్నారు. పెద్దపల్లి పట్టణ వ్యాపారులకు తాను అండగా ఉంటానని, ఎలాంటి సమస్య వచ్చిన తన వద్దకు రావచ్చని, తన ఇంటి తలుపులు మీకోసం ఎల్లవేళలా తెరిచే ఉంటాయని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావును భారీ గజమాల, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే పెద్దపల్లి కిరాణా మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కొమురవెల్లి జయప్రకాష్ తో పాటు నూతన కార్యవర్గాన్ని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. వరప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయ సలహాదారు బాదం రమేష్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమల్ కిషోర్ శారద, కార్యదర్శి సయ్యద్ మస్రత్, వేముల రామ్మూర్తి, టి ఎస్ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్ మాదూరి వినోద్, మాజీ అధ్యక్షులు ఇల్లెందుల కృష్ణమూర్తి, కిరాణా సేవింగ్ సొసైటీ అధ్యక్షులు యెల్లంకి రాజేందర్, తొడుపునూరి లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం కోసం పోరాడే శక్తులను గెలిపించండి.

- పెద్దపల్లి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి జనగామ నర్సింగ్ న్యాయవాది

సూర్య-పెద్దపల్లి టౌన్

ప్రజల సంక్షేమం కోసం పోరాడే శక్తులను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని స్వతంత్ర పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి జనగామ నర్సింగ్ పార్లమెంట్ ప్రజలను కోరారు పెద్దపెల్లి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం సామాజిక న్యాయానికి వ్యతిరేకంగా తరతరాల నుంచి రిజర్వేషన్లు పొందుతున్న దళితుల ధనవంతుల కుటుంబం కు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించారని ఇది హేయమైన చర్య అని అన్నారు. అత్యధికంగా మాదిగ సామాజిక వర్గం చెందిన కుటుంబాలు పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఉన్నారని బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు మాదిగ అభ్యర్థులను ప్రకటించకపోవడం శోచనీయమని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వీరిని ఓడించాలని కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గా ప్రజలకు విద్యా, వైద్యం, సంక్షేమం, కోసం పోరాడతానని తెలిపారు. రిజర్వేషన్లను ప్రభుత్వ రంగ సంస్థలను ప్రజలపై అధికమైన భారాలు మోపుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండ్ర భూమేష్, లేంకలపల్లి అనిల్, కుమార్, సతీష్, చందు తదితరులు పాల్గోన్నారు

మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా పద్మ

సూర్య-పెద్దపల్లి రూరల్

పెద్దపల్లి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నిమ్మనపల్లి గ్రామానికి చెందిన బండారి పద్మ ని నియమించినట్లు పెద్దపల్లి మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమెకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ చేతుల మీద గా నియమకపు పత్రం అందజేశారు. అనంతరం ఆమె నియామకం కు సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలరపు పర్వతాలు, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, అసెంబ్లీ ప్రబారి పోశం, తంగడ రాజేశ్వరరావు, పోసాని సంపత్ రావు, మహంతా కృష్ణ, శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు పడాల శ్రీధర్ బిజెపి పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

కడుపు నొప్పి భరించలేక వివాహిత ఆత్మహత్య

సూర్య ముత్తారం

ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన జెల్ల రాజేశ్వరి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని నెలల నుండి కడుపు నొప్పితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల వలన హాస్పిటల్లో చూపించుకోలేక కడుపునొప్పి భరించలేక శుక్రవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఏదో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలు కడుపునొప్పి భరించలేకనే చనిపోయిందని మా కూతురు చావు పై ఎవరిపైన ఎలాంటి అనుమానం లేదు అని తండ్రి ఇండ్ల సారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఎంపీఓ వేణుమాధవ్ ను వెంటనే సస్పెండ్ చేయాలి

సూర్య ముత్తారం

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ముత్తారం మండల పంచాయతీ అధికారి (ఎంపిఒ) వేణుమాధవ్ ను వెంటనే ఉన్నతాధికారులు సస్పెండ్ చేయాలని గ్రామానికి చెందిన బొల్లంపల్లి సంతోష్ గౌడ్ ఒక ప్రకటనలో కోరారు. ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల పకృతి వనం పార్కులో మొక్కలు ఎండిపోతున్నాయని పలుమార్లు ముత్తారం ఎంపీఓ కు తెల్పిన పలు పత్రికలలో కథనాలు వచ్చినప్పటికీ స్పందించలేదని, పంచాయతీకి ట్రాక్టర్, వాటర్ ట్యాంక్ పదిమంది సిబ్బంది 10 బోర్లు ఉన్నప్పటికీ నీరు కొట్టకుండా మూడు ఎకరాల పకృతి వనంలో చెట్లు ఎండిపోవడానికి కారణమైనాడని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రంగయ్య పల్లె వద్ద గల ప్రభుత్వ బోరు పంచాయతీ కరెంట్ మీటర్ గల బోరు నీళ్లను ఎంపీఓ వేణుమాధవ్ ఇసుక క్వారీలా దుమ్ము లేవకుండా నీళ్లు కొడుతూ నెలకు రూ. 50.000/- వేలు తీసుకుని గుత్తేదారకు నీళ్లు అమ్ముకుంటున్నాడని, ఇదేమిటి అని ప్రశ్నిస్తే కరెంటు మీటరు బిల్లు వాటర్ ట్యాంక్ నిర్వహణ చేసే వ్యక్తి కడతాడు అంటూ విధుల పట్ల నిర్లక్ష్యం మరియు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న ఎంపీవో ను వెంటనే సస్పెండ్ చెయ్యాలని బొల్లంపల్లి సంతోష్ కుమార్ గౌడ్ ఉన్నతాధికారులను డిమాండ్ చేశాడు.

ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ మరియు పోస్టల్ ఓటింగ్ సెంటర్ లను సందర్శించిన ఆర్డిఓ

సూర్య మంథని

మంథని తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ ఓటింగ్ సెంటర్ మరియు వోటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లను మంథని ఆర్డిఓ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ హనుమాన్ నాయక్ సందర్శించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. వోటర్ ఫెసిలిటేషన్ సెంటరు నందు 1245 మందికి గాను 32 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్నారు. పోస్టల్ వోటింగ్ సెంటరు నందు 5 మందికి గాను 3 గురు బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకున్నారని తెలిపినారు. మరియు హెూం ఓటింగ్ లో భాగంగా 5 టీం లు మంథని అసెంబ్లీ సెగ్మెంట్ లోని 93 మందికి గాను 86 మంది ఓటు హక్కు వినియెంచుకున్నారని మిగిలిన వారికి మరొకమారు అవకాశం కల్పిస్తామని తెలిపినారు. ఆదివారం కూడా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని, ఆదివారం ఎలాంటి సెలవు లేదని తెలిపినారు. ఇట్టి పోస్టల్ ఓటింగ్ సౌకర్యం 8వ తేది సాయంత్రం 5 గంటలకు ముగుస్తుందని కావున ఉద్యోగులందరూ ఇట్టి అవకాశాన్ని వినియెంచుకోవాలని ఆర్డిఓ మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి హనుమ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ గిరి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గడ్డం వంశీ గెలుపు కోసం ఆది వరాహ స్వామి వద్ద పూజలు

సూర్య, సెంటినరీ కాలనీ

పెద్దపల్లి లోకసభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, గడ్డం వెంకటస్వామి (కాకా) మనవడు, చెన్నూరు శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ గెలవాలని పలువురు శ్రీ ఆది వరాహ స్వామి వద్ద ప్రత్యేక పూజలను నిర్వహించారు. గెలుపు కోసం మంథని నియోజకవర్గం కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆధివరాల స్వామి దేవాలయంలో ప్రత్యేక మొక్కులు చెల్లించికొని అత్యధిక మెజార్టీతో గెలువాలని దేవుడిని వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక రాజకీయ స్పృహ విశ్లేషకులు ఐ ఆర్ వి రాజు, జాతీయ విశిష్ట సేవా రత్న అవార్డు గ్రహీత దార మధు, మాల మహానాడు కమాన్ పూర్ మండలం అధ్యక్షుడు గోషిక లింగయ్య, కాంగ్రెస్ నాయకులు రమేష్, రాజేష్, అరుణ్ పాల్గొన్నారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్....

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

హజ్ యాత్రీకులకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వ్యాక్సినేషన్ వేసినట్లు అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. శనివారం జిల్లా ఆసుపత్రి నందు గల తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కొరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆసుపత్రిలోనే డయాగ్నస్టిక్ హబ్ వద్ద ప్రత్యేక వాక్సినేషన్ శిబిరం ఏర్పాటు చేశామని, హజ్ యాత్రికులు వ్యాక్సినేషన్ కోసం హైదరాబాద్ వెళ్లకుండా మన జిల్లా కేంద్రంలోనే వ్యాక్సిన్ వేయడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రత్యేక వ్యాక్సినేషన్ శిబిరంలో మొత్తం 22 మందికి క్వాడ్రివాలెంట్ మెనింగోకోకల్ మెనిన్ జైటీస్ వ్యాక్సిన్ సీజనల్ ఇన్ ఫ్లూఎంజా వ్యాక్సిన్ , ఓరల్ పోలియో వ్యాక్సిన్ లు వేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్, డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ రమాకాంత్, జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శౌరయ్య, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ పి. కృపాబాయి, సంబంధిత అధికారులు, పాల్గోన్నారు.

బడేభాయ్ దేవుళ్లతో రాజకీయం చేస్తాడు...

చోటేభాయ్ దేవుళ్లపై ఒట్లేసి ఓట్లు దండుకుంటాడు

- కాంగ్రెస్,బీజేపీ లను నమ్మి ప్రజలు ఆగం కావొద్దు - ఇప్పటికే ఆరు గ్యారెంటీలను నమ్మి ఆగమయ్యారు

- కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్

సూర్య గంగాధర / కరీంనగర్ ప్రతినిధి

ఆరు గ్యారెంటీలు ఇస్తామని ఉత్తమాటలు.. ఉద్దెరహామీలు ఇచ్చిన కాంగ్రెస్ ను నమ్మి ఇప్పటికే ప్రజలు మోసపోయి గోసపడు తున్నారని... మళ్లీ ఇప్పుడు బీజేపీ మాటలు నమ్మి మరో సారి ప్రజలు మోసపోతే ఇక్కడ చోటే భాయ్ రేవంత్ రెడ్డి...ఢిల్లీలో బడే భాయ్ నరేంద్రమోదీ కలిసి హైదరాబాద్ ను కేంద్ర పాలిత ప్రాంతం చేసేందుకు కుట్రలు చేస్తారని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. చొప్పదండి నియోజక వర్గములోని గంగాధర మండల కేంద్రంలో రోడ్ షో కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ నదుల అనుసంధానం పేరుతో బీజేపీ కేంద్ర ప్రభుత్వం కొత్త నాటకానికి తెరలేపిందని, గోదావరి నీళ్లను కృష్ణ నది మీదుగా కావేరి నదిలో కలిపి తమిళనాడు కు తరలించే కుట్రలు చేస్తుందని అన్నారు. తెలంగాణ లోని గోదావరి నీళ్లను ఎత్తుకుపో వడానికి ఏమన్నా నరేంద్రమోదీ సొమ్ము కాదని అన్నారు. తెలంగాణ లోని 33 జిల్లాల్లో ప్రతి జిల్లాకు నవోదయ పాఠశాల ఉండాలి, కానీ తొమ్మిది పూర్వపు జిల్లాల్లోనే ఉన్నాయని..ఇంకా 23 నవోదయ పాఠశాలలు ఏర్పాటు కాలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో నలుగురు బీజేపీ ఎంపీలు ఉన్నా కూడా ఒక్క నవోదయ పాఠశాల తేలేక పోయారని అన్నారు.బీజేపీ పదేళ్ల కేంద్ర ప్రభుత్వ పాలనలో తెలంగాణ కు అన్యాయం జరుగుతూనే ఉందన్నారు.2014నుంచి 2019 వరకు నేను ఎంపీగా ఉన్నప్పుడు కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ, కొత్తపల్లి–మనోహరబాద్ రైల్వే లైన్, కరీంనగర్ లో 50 కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు.జాతీయ రహదారులు కూడా తీసుకువచ్చానని పేర్కొన్నారు.ఉప్పల్ దగ్గర రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని ఐదేల్లలో ఎంపీ గా ఉండి బండి సంజయ్ పూర్తి చేయించలేకపోయారని విమర్శించారు.ఐదేళు గా ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఒక్క గుడి తేలేదు..ఒక్క బడి కూడా తేలేదని విమర్శించారు.రాబోయే తరాలు బాగుండాలి. .పిల్లల భవిష్యత్ కోసం కేసీఆర్ గారు ఆలోచన చేస33 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి నూట యాబై రోజులు అవుతున్న కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అర గ్యారె ంటీ కూడా అమలు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండేళ్లకు ఒక్క సీఎం మారుతడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ రద్దయ్యేది తెలీదు...ఎప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడేది తెలువదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, పన్యాల భూపతిరెడ్డి, ఎంపీపీ శ్రీరామ్ మధు, దూలం బాలాగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నవీన్ రావు,మహిపాల్ రావు, ఆకుల మధు, ద్యావ మధుసూదన్ రెడ్డి ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దేశంలో ప్రజాస్వామ్యం బ్రతకాలంటే కేంద్రంలో కాంగ్రెస్ గెలవాలి

- రాజేందర్ రావు ను భారీ మెజారిటీ తో గెలిపించండి - మంత్రి పొన్నం ప్రభాకర్

సూర్య, చొప్పదండి

చొప్పదండి నియోజకవర్గంలోని చొప్పదండి మండల కేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో బాగంగా ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావుతో కలిసి పాల్గొన్నారు.మే 13 జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈ నియోజకవర్గానికి చెందిన జగపతి రావు కుమారుడు వెలిచాల రాజేందర్ రావును గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి ,నిరంకుశత్వానికి వ్యతిరేకించడానికి గత పది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ దేశ సంపదను ఆదాని అంబానీలకు తీసుకుపోయిన పరిస్థితి నుండి మళ్లీ ఈ ప్రజల రాజ్యం తేవడానికి ఈ ఎన్నిక జరుగుతుందన్నారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని,ఇప్పుడు మాకు తోడుగా పార్లమెంట్ సభ్యులు రాజేందర్ రావు వస్తే మీకు సంబంధించిన ప్రతి పని చేయడానికి మరింత బలం చేకూరుతుందన్నారు.ఎమ్మెల్యే కాంగ్రెస్ ,మంత్రిగా నేను ,ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ఉండగా బిఆర్ఎస్ గెలిచి ఏం చేయాలి,బీజేపీ గెలిచి ఏం చేస్తుందని ప్రశ్నించారు. చొప్పదండి నేతన్న విగ్రహ సాక్షిగా చొప్పదండి నియోజకవర్గానికి బండి సంజయ్ ఏం చేశాడో బహిరంగ చర్చకు సిద్దమా అని సవాల్ విసిరారు.ఎంతసేపు ఏం చేశారో చెప్పకుండా గ్రామాల్లో అక్షింతలు వచ్చాయా..? రాముడి ఫోటో పెట్టుకొని ఓట్లు అడుగుతున్నామా అని తప్ప అభివృద్ధి ఊసే లేదన్నారు.వినోద్ రావు మన ఊరు కాదు, నిఖార్సైన చొప్పదండి బిడ్డ వెలిచాల రాజేందర్ రావు అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే తెలంగాణ లో అక్కా చెల్లెళ్ళకు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళిన ఉచిత ప్రయాణం,500 కి గ్యాస్ అందిస్తున్నం ఎవరికైనా రాకపోతే తహసీల్దార్ ఆఫీస్ లో పిర్యాదు చేయండని తెలిపారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం అన్నారు.10 ఏళ్లుగా పెన్షన్ రానివరికి పెన్షన్ ఇస్తాం,పెన్షన్ పెంచి 4000 ఇస్తాం,ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తాం,రాబోయే వర్షాకాలం పంటకి 500 బోనస్ ఇస్తాం,ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అన్నారు. మమ్మల్ని హామీల అడుగుతున్న బిఆరెస్ నాయకులు బిఆర్ఎస్ 3016 నిరుద్యోగ భృతి ఇచ్చిందా..?ఉద్యోగాలు ఇచ్చిందా..?దళిత బంధు ఇచ్చిందా...? దళితులకు 3 ఎకరాలు ఇచ్చిందా...? లక్ష రూపాయల రుణమాఫీ చేసిందా..? డబుల్ బెడ్రూం లు ఇచ్చిందా..? అని మంత్రి ప్రశ్నించారు.బిజెపి మల్లి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు ఎత్తివేసి రాజ్యాంగాన్ని మారుస్తారన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మే 7 లోపు ఓటర్ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలి..

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికలలో పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ క్రింద పోస్టల్ బ్యాలెట్ గలవారు తమ ఓటు హక్కును మే 7 లోపు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం నందు వినియోగించు కోవాలని సహాయ ఎన్నికల అధికారి బి.గంగయ్య శనివారం తెలిపారు. మే 4 నుంచి మే 7వ తేది వరకు పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ లోనీ రెవెన్యూ డివిజన్ అధికారి, సహాయ రిటర్న్ అధికారి కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, పెద్దపల్లి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం నందు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయడానికి ఎంచుకున్న వారందరూ మే 7 లోపు వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

పిచ్చోడి చేతిలో రాయిలా - రాష్ట్రంలో పరిపాలన

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు

సూర్య రాజన్న సిరిసిల్ల

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ నాయకుడు కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులకు రివర్స్ గా పనిచేయడమే రేవంత్ రెడ్డి విధానంగా మారిందన్నారు. తమ హయాంలో 23 కొత్త జిల్లాలు మహానుభావుల పేర్లతో ఏర్పాటు చేసామని, వీటితో పరిపాలన సౌలభ్యం తో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించామని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ నాయకులు కొన్ని జిల్లాలను తొలగిస్తామని చెబుతున్నారని, ఏ జిల్లాలు తొలగిస్తారో ప్రజలకు వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రజలు పోరాడి సాధించుకున్నారన్న కేటీఆర్ ఆ జిల్లాను రద్దు చేస్తే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సిరిసిల్లలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తే మంచి మాటలు చెబుతారని,ప్రజలకు ఉపయోగపడే పథకాలు ప్రకటిస్తారని ఆశించామని, కానీ రేవంత్ రెడ్డి తిట్ల పురాణం మారలేదని విమర్శించారు. సిరిసిల్లలో నేత కార్మికుల ఆత్మహత్యలు మళ్లీ మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్ కార్మికులకు ఉపయోగపడే విధంగా బతుకమ్మ చీరల ఆర్డర్లు కొనసాగించాలని కోరారు. ఐదు గ్యారంటీలు అమలు చేశామని ముఖ్యమంత్రి చెబుతున్న మాటలు విని ప్రజలు నవ్వుతున్నారని, రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మూరు?డిలా ప్రవర్తిస్తున్న ముఖ్యమంత్రికి గట్టి బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, బిఆర్ఎస్ నాయకులు ఆవునూరి రమాకాంతరావు, గజబింకార్ రాజన్న, అగ్గి రాములు, ఎండి సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బండి సంజయ్ సమక్షంలో పలువులు పార్టీలో చేరిక

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంటు ఆఫీసులో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ బెజ్జంకి మండలంలోని వీరాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ గన్నమనేని అనిత బాల సుధీర్ రావుకి, గ్రామంలోని 30 మంది కార్యకర్తలకు భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ యంపీ బండి సంజయ్ కుమార్ కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు రాచకొండ శ్రీధర్ రావు, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి నరసింహ రెడ్డి, భూత అధ్యక్షులు రేవోజు నాగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా గెలిపిస్తే సామాజిక న్యాయం చేస్తా.

- స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాస్

సూర్య-పెద్దపల్లి టౌన్

ప్రెస్ క్లబ్-పెద్దపల్లి

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా గెలిపిస్తే సామజిక న్యాయం చేస్తానని స్వతంత్ర అభ్యర్థి పంతుకాల శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే, కాన్షీరాం ఆశాయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు. ప్రస్థుత పాలకులు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న తన బిస్కట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. సమావేశంలో ఉస్మానియా విద్యార్థి ఉద్యమ వేదిక, బహుజన జెఏసి నాయకులు కంచర్ల బద్రి, సంజయ్ వేల్పుల పాల్గొని పంతుకాల శ్రీనివాస్ కు మద్దతు ప్రకటించారు. బహుజన కళాకారులు శ్రీనివాస్ కు ప్రచారం చేస్తామని తెలిపారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 5 మే 2024

బహుజన రాజ్యం రావాలంటే బిఎస్పి ని గెలిపించండి

- రాష్ట్ర ఉపాధ్యక్షుడు దయానందరావు

సూర్య వేములవాడ టౌన్

తెలంగాణలో బహుజన రాజ్యం రావాలంటే బీఎస్పీని గెలిపించాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు దయానందరావు అన్నాడు శనివారం రోజున రాష్ట్ర కార్యదర్శి వెంకన్న, వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు గసికంటి అరుణ్ తో కలిసి దక్షిణ కాశీ అయిన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహించి వారు మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి మారం ముగిలయ్య ను ఏను గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో ముందుకెళ్తున్న మాయావతికి

ప్రజలందరూ మద్దతు తెలపాలన్నారు ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీల అభివృద్ధి కోసం పనిచేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రజలకు ఏమి చేయలేదని రైతులను పొట్టన పెట్టుకుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని గెలిపిస్తే రిజర్వేషన్ ఎత్తివేసే ప్రమాదం ఉందని, ప్రజలందరూ గమనించాలన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని రైల్వే, ఎల్ఐసి, పోస్ట్ ఆఫీస్, సింగరేణి లాంటి అనేక సంస్థలను ప్రైవేటుపరం చేసి అదానికి కట్టబెడుతుందని విమర్శించారు. మోడీ హయాంలో ధనవంతులు ఇంకింత ధనవంతు లుగా , బీదస్తులు ఇంకింత బీదస్తులుగా మారుతున్నారని తక్షణమే మోడీ ప్రభుత్వాన్ని దించేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయ మాటలతో మోసపూరిత హామీలతో గెద్దలెక్కిందని ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంగం మలేష్ నరేష్ జింక భాస్కర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ప్రభాకర్ నియామకం

సూర్య, వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజుపల్లి కి చెందిన గుడిసె ప్రభాకర్ ను తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గుడిసె ప్రభాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఇంత పెద్ద పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ జాతీయ,రాష్ట్ర అధినేతలకు, యూత్ కాంగ్రెస్ జాతీయ ఇంచార్జి కృష్ణ అలువారి, జతీయ అధ్యక్షులు బీవీ శ్రీనివాస్,రాష్ట్ర ఇంచార్జిలు సురభి ద్వివేది,కలిద్ అహ్మద్, రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి. మాజీద్ ఖాన్,ప్రత్యేకంగా వేములవాడ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా అద్యక్షులు సంగీతం శ్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సంఘ స్వామి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రభాకర్ తెలిపారు.

ప్రమాద హెచ్చరిక బోర్డులు... స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

- ఆర్ అండ్ బీ ఏ.ఈ.కి వినతిపత్రం అందజేత

- బీఆర్ఎస్వీ నియోజకవర్గ నాయకులు : పోతు అనిల్ కుమార్

సూర్య, వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా,బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం వేములవాడ నియోజకవర్గం నాయకులు పోతు అనిల్ కుమార్ అధ్వర్యంలో రోడ్లు, భవనాల శాఖ ఏ.ఈ. సతీష్ కు కోనాయపల్లి, పొచెట్టిపల్లి, నాగయ్యపల్లి, మర్రిపల్లి,గ్రామాలలో ప్రధాన రహదారిపై స్పీడ్ బ్రేకర్లు,ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని శనివారం వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈసందర్భంగా బిఆర్ఎస్ వీ నియోజకవర్గ నాయకులు పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ శుక్రవారం నాగయ్యపల్లి లో జరిగిన రోడ్డు ప్రమాదంలో 6 సంవత్సరాల బాలుడు హర్షవర్ధన్ మృతిచెందడం చాలా బాధాకరమని,గత సంవత్సర కాలంలో నెలకు రెండు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని,కెజిబివి హాస్టల్ మర్రిపెల్లలో ఉన్నందున నిత్యం విద్యార్థులు,గ్రామస్థులు ప్రయాణించే రద్దీగా ఉండే రోడ్డు నేపథ్యంలో ప్రతీ గ్రామానికి వెంటనే స్పీడ్ బ్రేకర్లు,ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తుమ్మల దిలీప్,ఎం.డి. పర్వేజ్,రాకేష్,మంతె సందీప్,వెంకట సాయిశేఖర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఎలక్షన్ డే అంటే హాలిడే కాదు, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఎస్ ఐ డి సుధాకర్

సూర్య తంగళ్లపల్లి

తంగళ్ళపల్లి ఎస్సై డి సుధాకర్ తన సిబ్బం దితో కలిసి సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని పోస్టల్ బ్యాలెట్ ఫెలిసియేషన్ సెంటర్ వద్ద తన యొక్క ఓటు హక్కును వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ ఓటు హక్కు ద్వారా ఎంతో పారదర్శ కంగా మనల్ని పరిపాలించే నాయకులను ఎన్నుకోగలుగుతున్నామని, ప్రలో భాలకు లోనై ఓటును దుర్వినియోగం చేస్తే, అనేక దుష్ప్రభావాలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంటుందన్నారు. నా ఒక్క ఓటుతో ఏమవు తుందిలే అనే భావన ఎంతమాత్రం సరికాదన్నారు. ఎలక్షన్ డే అంటే హాలీడే కాదని, మన భవితను నిర్దేశించుకునే అతి కీలకమైన రోజుగా గుర్తించాలని సూచించారు. విద్యావంతులు ఎక్కువగా ఉండే పట్టణాలు, నగరాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదకావడం దురదృష్టకరమన్నారు. మనల్ని పాలించే వారిని మనం ఎన్నుకునే బాధ్యతను విస్మరించడం ఎంతవరకు సమంజసమో ప్రతిఒక్కరూ ఆలోచన చేయాలన్నారు.

ఎన్నికలు సజావుగా సాగేలా అందరు సహకరించాలి

సూర్య తంగళ్లపల్లి

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తంగళ్లపల్లి మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని తంగళ్లపల్లి ఎస్ఐ డి.సుధాకర్ కోరారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు మరియు రెండు కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్న గ్రామాల్లో తంగళ్లపల్లి ఎస్సై డి సుధాకర్ ఆధ్వర్యంలో సిబ్బంది తో కలిసి తాడూరు, తంగళ్లపల్లి, మండేపల్లి గ్రామాలలో కవాతు నిర్వహించి ప్రజలకు ఎన్నికల పట్ల అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా తంగళ్లపల్లి ఎస్సై డి. సుధాకర్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 35 పోలింగ్ ప్రదేశాల్లో 50 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ప్రతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గ్రామాలలో కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసు సిబ్బందితో కలిసి కవాతు నిర్వహించడమే కాకుండా ప్రజలకు ఎన్నికల పట్ల అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో పార్టీల నాయకులు గాని, ప్రజలు గాని, యువకులు గాని ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా ప్రచారాలు నిర్వహించుకోవచ్చు అని, ఎన్నికల ప్రవర్తన నియమావలిని ఉల్లంగించినట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఎన్నికలలో కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగాలు రావని మరియు విదేశాలకు వెళ్ళాలంటే పాస్పోర్ట్ కు ఇబ్బంది ఉంటుందని గనుక అందరూ జాగ్రత్తలు వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తంగళ్లపల్లి ఏఎస్సై చంద్రమౌళి, హెడ్ కానిస్టేబుల్ లు సాంబశివరావు,సుధాకర్,మల్లేశం, కానిస్టేబుల్ లు నరేందర్,రాజేంద్రప్రసాద్, శ్రీకాంత్, రామ్మోహన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జన జాతర సభను విజయవంతం చేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే : ఆది శ్రీనివాస్

సూర్య, వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన సీఎం జన జాతర సభ ను విజయవంతం చేసిన ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు,కాంగ్రెస్ పార్టీ జిల్లాధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో ఉపాధి హామీ పనులు పరిశీలించిన జాయింట్ కమిషనర్ శ్రీనివాసరావు..

సూర్య బోయినపల్లి

బోయినపల్లి మండలం మానువాడ గ్రామంలో శనివారం ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జాయింట్ కమిషనర్ శ్రీనివాసరావు ,టెక్నికల్ అధికారి అభయ్ కుమార్. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఎక్కువ ప్రగతి తీసుకొని వచ్చుటకు సరాసరి కూలి పని సౌకర్యాలు కల్పించాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేషాద్రి ,ఏపీ డి, ఎంపీడీవో జయశీల, ఏపీవో సబితా, సిబ్బంది పాల్గొన్నారు.

నేటి మేరు కుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

- మేరు కుల కార్యనిరహక ప్రచార కార్యదర్శి ఓదెల నరేష్

సూర్య, వేములవాడ

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని దువ్వాస్ ఫంక్షన్ హాల్లో నేడు ఆదివారం నిర్వహించనున్న "మేరు కుల ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమానికి మేరు కుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మేరు కుల కార్యనిర్వాహక ప్రచార కార్యదర్శి ఓదెల నరేష్ పిలుపునిచ్చారు.

బిఆర్ఎస్ లో చేరిన బిఎస్పి నాయకులు

సూర్య రాజన్న సిరిసిల్ల

కేటీఆర్ వెంటే మేము అంటూ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు గుండు ప్రేమ్ కుమార్, మండల కమిటీ నాయకులు, కార్యకర్తలు సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుండు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ సిరిసిల్లను కేటీఆర్ ఎంతో అభివృద్ధి చేశాడని, మంచి వ్యక్తిత్వం కలిగిన నాయకుడని కొనియాడారు. బిఆర్ఎస్ పార్టీ కోసం, ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, తంగళ్ళపల్లి ఎంపీపీ పడగల మానస రాజు, మండల అధ్యక్షుడు గజబింకార్ రాజన్న, మాజీ ఏఎంసి చైర్మన్ పూసపల్లి సరస్వతి, సీనియర్ నాయకులు అవునూరి రమాకాంత్, మీరాల భాస్కర్ యాదవ్, జిల్లా యూత్ నాయకుడు చిలువేరి చిరంజీవి, రెడ్డి సంక్షేమ సంఘం తంగళ్ళపల్లి మండలాధ్యక్షుడు ఎసిరెడ్డి రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి 6గురు కౌన్సిలర్ల రాజీనామా

సూర్య జగిత్యాల

జగిత్యాల పట్టణానికి చెందిన 6గురు బిఆర్ఎస్ మున్సిపల్ కౌన్సిలర్లు శనివారం బిఆర్ఎస్ పార్టీకి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు కి అందజేయనున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఈ మేరకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ వీడడం చాలా బాధగా ఉందని పార్కొన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కొంతమంది నాయకుల చెప్పుడు మాటలతో పార్టీ కి దూరం పెట్టడం బాధాకరంగా ఉందన్నారు. భవిష్యత్తు కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని వివరించారు. అనేక సంవత్సరాలుగా పార్టీ కోసం సేవ చేసామంటూ కన్నీటి పర్యంతమైన కౌన్సిలర్లు పార్టీకోసం నిరంతరం శ్రమించం కానీ ఎమ్మెల్యే మాకు న్యాయం చేయలేదని, జెండా మోసిన నాయకులకు న్యాయం చేయాలి లేకుంటే బిఆర్ఎస్ పార్టీ పరిస్థితి ఇలాగే ఉంటుందన్నారు. వీరంతా మున్సిపల్ ఛైర్పర్సన్ ఎన్నికలో రెబల్ అభ్యర్థి కి మద్దతు తెలిపారు. రాజీనామా చేసిన కౌన్సిలర్లు రేణుక 7 వార్డు, పద్మ 17 వ వార్డ్, భారతి10 వ వార్డ్, రజని 33 వ వార్డ్, లావణ్య 38 వ వార్డ్, గంగసాగర్ 21 వ వార్డ్. ఈ 6 గురు కౌన్సిలర్ల కు బిఆర్ఎస్ పార్టీ ఇదివరకే విప్ జారీ చేసింది. పార్టీకి రాజీనామా చేసిన ఈ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు ప్రచారం జరుగుతుంది.

ఆ కౌన్సిలర్లకు బిఆర్ఎస్ పార్టీతో సంబంధం లేదు

జగిత్యాల పురపాలక సంఘం ఛైర్మెన్ ఎన్నికల సమయంలో బిఅర్ఎస్ పార్టీ జారీ చేసిన విప్ ధిక్కరించి తప్పుడు ఓటు వేసినందు వల్ల వారిని కౌన్సిలర్ గా అనర్హత వేటు వేయాల్సిందిగా జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పిర్యాదు చేశామని పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు తెలిపారు. పార్టీ కి ద్రోహం చేసిన అట్టి కౌన్సిలర్లకు బీఅర్ఎస్ పార్టీ తో ఎటువంటి సంబంధం లేదన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బాలసదనం, చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూషన్ చదువుతూ, మిషన్ వాత్సల్య ద్వారా ఉపకార వేతనం పొంది పదవ తరగతి, ఇంటర్‌లో మంచి ఫలితాలు సాంధించిన 13 మంది విద్యార్థులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం అభినందించారు. తల్లిదండ్రులు లేని విద్యార్థులు బాలసదనంలో ఉంటూ మంచి ఫలితాలు సాధించారని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వాటర్‌బాటిల్, డిక్ష నరీ ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, అడిషనల్ డి.ఆర్.డి.ఓ సంధ్యారాణి డిసిపిఓ శాంత, సిబ్బంది తిరుపతి, రమేష్, స్వప్న, కవిత పాల్గొన్నారు.

పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి....

- అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేయాలని, ఎటువంటి అవకతవకలకు పాల్పడవద్దని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచ తప్పకుండా పాటించాలని నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని, అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లర్లు ఎటువంటి కోత లేకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, కొనుగోలు కేంద్రం సెంటర్ ఇంచార్జ్ లు, సిఓ లు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా హొమ్ ఓటింగ్ ప్రక్రియ..

- ఓటు గోప్యత పాటించేలా పటిష్ట చర్యలు....

- సహాయ రిటర్నింగ్ అధికారి..

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

హెూమ్ ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపడుతూ ఓటు గోపిక పాటించేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు సహాయ రిటర్నింగ్ అధికారి బి. గంగయ్య తెలిపారు. పెద్దపల్లి పట్టణంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 54, ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న ఇంటి నుంచి ఓటు సేకరించే ప్రక్రియను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివ్యాంగులకు, 85 ఏళ్ళు పైబడిన వృద్ధులకు భారత ఎన్నికల కమీషన్ ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న వారి కోసం ప్రత్యేకంగా 12 ఎన్నికల బృందాలను ఏర్పాటు చేసి ఓటర్ల ఇంటి నుంచి ఓటు హక్కును సేకరిస్తున్నామని అన్నారు. ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే సమయంలో ఓటరు గోప్యత పాటించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఓటు ఎవరికి వేస్తున్నామనే విషయం ఎవరికి చెప్పాల్సిన అవసరం లేదని, పోలింగ్ నిర్వహణకు వచ్చిన అధికారులకు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పాల్సిన అవసరం లేదని, ఎవరి ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటరుకు సూచించారు. పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం బ్యాలెట్ పత్రాలతో ప్రిసైడింగ్ అధికారి, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారి, పోలీసు అధికారి, వీడియో మెన్ లతో బృందంగా వెళ్ళి ఓటర్ల నుంచి ఓటు స్వీకరిస్తున్నామని, ఇంటి వద్ద నుంచి ఓటు హక్కు స్వీకరించే ప్రక్రియను పూర్తి స్థాయిలో వీడియో రికార్డింగ్ చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో టీమ్ 1అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు

సూర్య తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీ రింగ్ కళాశాలలో సి.ఎస్.ఇ, సి.ఎస్.డి., మెకాని కల్ ఇంజనీరింగ్ విభాగాల వారి వీడ్కోలు వేడు కలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాలు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అంతే కాకుండా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు తమ తమ పరిశ్రమల్లో ఉద్యోగ బాధ్యతలకు అంకితం కావాలని కోరారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించే వారికి మేనేజ్మెంట్ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియ జేశారు. అనంతరం డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కోర్స్ పూర్తయిన విద్యార్థులు తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, వారు తమ తమ కంపెనీలలో తమ నైపుణ్యాలను కనబరుస్తూ ఉన్నత స్థాయికి వెళ్లాలని సలహా ఇచ్చారు. అటు తర్వాత కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల ందరికీ ఉద్యోగ అవకాశాలు లభించాలని సి.ఆర్.టి, టి.సి.ఎస్ ట్రైనింగ్ క్లాసులు నిర్వహించి ఉద్యోగ సమపార్జనకు తగిన విజ్ఞానం కలిగి ఉండాలని విద్యార్థులను ప్రోత్సపి ిస్తున్నాం కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని విద్యార్థులను కోరారు. ఉద్యోగ అవకాశాలు లభించిన విద్యార్థులు కంపెనీ వారు ఇచ్చే వేతనము తక్కువ అయినప్పటికీ ఉద్యోగంలో చేరి అనుభవం పొందాలని ఈ అనుభవం మరొక కంపెనీలో అవకాశం లభించి ఎక్కువేతనం ఇచ్చే అవకాశం ఉంటుందని విద్యార్థులకు తెలియ జేశారు. చివరగా సి.ఎస్.ఇ విభాగాధిపతి డాక్టర్ కాజా జియోద్దీన్, మెకానికల్ ఇంజనీరింగ్ డాక్టర్ బి. రవీందర్ , సి.ఎస్.డి విభాగాధిపతి కె. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించినందుకు ప్రశంసి ంచారు. అంతేకాకుండా విద్యార్థుల తమ కోర్స్ సిలబస్ కె పరిమితం కాకుండా ప్రపంచంలో ఉన్నటువంటి ఆధునిక, అడ్వాన్స్ టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డాటా సైన్స్ మొదలగు వాటి పట్ల కూడా విజ్ఞానం కలిగి ఉన్నట్లయితే ఎక్కువ ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం ఉంటుందని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్, డైరెక్టర్, ప్రిన్సిపల్ అధిక మార్కులు పొందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులలో నలుగురు టాపర్స్ కి మెమొంటో నీ బహుకరించి సత్కరించారు. చివరగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. ఇట్టి వీడ్కోలు కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జ్ డాక్టర్ సి. హెచ్. శశికాంత్, కళాశాల పాలనాధికారి పారువెల్ల రామారావు, మీడియా ఇంచార్జ్ లైబ్రేరియన్ గొంటి రమేష్, వివిధ డిపార్ట్మెంట్ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఈవీఎంల కమిషనింగ్ పకడ్బందీగా చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సూర్య రాజన్న సిరిసిల్ల.

ఈ నెల 13 న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కోసం ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. శనివారం వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేపడుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కమిషనింగ్ ప్రక్రియను ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈవీఎంలపై సీరియల్ నెంబర్లు, అభ్యర్థుల పేర్లు, వారికి కేటాయించిన చిహ్నాల ఏర్పాటు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. కమిషనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి, ఈవీఎంల పనితీరు పరిశీలించాలన్నారు. అలాగే స్ట్రాంగ్‌రూమ్ నిర్వహణ వివరాలను ఏఆర్ఓలను అడిగి తెలుసుకున్నారు.

-ఫెసిలిటేషన్ కేంద్రాల సందర్శన

సిరిసిల్ల లోని గీతా నగర్ పాఠశాలలో, వేములవాడ లోని నూతన గ్రంథాలయ భవనంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సజావుగా జరిగేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఎన్నికల విధుల్లో ఉన్న సిబ్బంది అందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని అన్నారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్, సిరిసిల్ల ఏఆర్ఓ పి.గౌతమి, వేములవాడ ఏఆర్ఓ రాజేశ్వర్, సిరిసిల్ల ఆర్డీఓ రమేష్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి లక్ష్మీరాజం, తహసీల్దార్లు షరీఫ్ మోహినొద్దీన్, మహేశ్ కుమార్, తదితరులు ఉన్నారు.

గల్ఫ్ బాధితుల సమస్యలను బిజెపి ,బి ఆర్ఎస్ ప్రభుత్వాలు పట్టించుకోలేదు

-బాల్కొండ మాజీ ఎమ్మెల్యే వీరబత్తిని అనిల్

సూర్య- కోరుట్ల

దేశంలోని గల్ఫ్ బాధితుల సమస్యలను బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు పట్టించుకోలేదని బాల్కొండ మాజీ ఎమ్మెల్యే వీరబతిని అనీల్ అన్నారు. కోరుట్ల పట్టణంలోని గజం బెంక్వ్యాట్ హాల్ లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ గల్ఫ్ బాధితుల ఆత్మీయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యాతిథిగా హాజరైన అనీల్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే కోరుట్ల నియోజకవర్గంలో గల్ఫ్ కార్మికులు అధిక సంఖ్యలో ఉమన్నారని, రాష్ట్ర వ్యాప్తంగా గల్ఫ్ కార్మికుల సమస్యలను గత 10సంవత్సరాల్లో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు పెడచెవిన పెట్టాయన్నారు. పార్లమెంట్ నియోజకవర్గంలోని గల్ఫ్ బాధితుల కోసం ఎంపీ అరవింద్ ఒక్క సాయం కూడా చేయలేదన్నారు. కరోన సమయంలో స్వదేశం వచ్చిన గల్ఫ్ కార్మికుల నుండి డబ్బులు దండుకున్న ఘనత బీజేపీ ప్రభుత్వానిదే అన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇస్తామన్న 30లక్షల ఉద్యోగాల భర్తీ ఇప్పటి వరకు చేపట్టలేదన్నారు. పేదోళ్ల కోసమే

ప్రభుత్వాలు పని చేయాలే తప్పా, సమన్నులకు దోచిపెడుతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను బీజేపీ ప్రభుత్వం అమ్ముకుంటుందన్నారు. సోషల్ మీడియా ఉంది కదా అని ఇష్టానుసారంగా వీడియోలను మార్ఫింగ్ చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించొద్దన్నారు. రానున్న కాలంలో రిజర్వేషన్లను రద్దు చేయాలని బీజేపీ చూస్తుందన్నారు. కులగణన చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుంటే, దానికి బీజేపీ అడ్డుపడుతుందన్నారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేఖం కాదని, ప్రభుత్వ పథకాలు ప్రతీ పేదవాడికి అందాలని చూస్తుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన తరువాత గల్ఫ్ బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమీషన్ ను ఏర్పాటు చేస్తుందన్నారు. నిజామాబాద్ పార్లమెంట్ ఎంపీగా జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర సింగరావు మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి గల్ఫ్ బోర్డును ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని అన్నారు. గల్ఫ్ లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు 5 లక్షల ఎక్స్గ్రేషియా అందించనున్నట్లు ఆయన తెలిపారు మన ప్రాంతవాసుల ను టెక్నీషియన్లుగా గల్ఫ్ పంపిస్తే ఆర్థికంగా ఎదగడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు, చిన్నమనేని శ్రీనివాసరావు, కొంతం రాజం, ఏలేటి మైపాల్ రెడ్డి, బోయినపల్లి సత్యం రావు, తోట గంగాధర్, ఆకుల లింగారెడ్డి, విటల్, రవీందర్ రెడ్డి, పెరుమాల సత్యనారాయణ, గడ్డం వెంకటేష్ గౌడ్, చేపూరి కృష్ణారెడ్డి, గడ్డం మల్లారెడ్డి, గుగ్గిళ్ళ రవి గౌడ్, గల్ఫ్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

దేశ రాజ్యాంగానికి ప్రమాద కరంగా పరిణమించిన మోడీనీ ఓడించండి

సూర్య -కోరుట్ల

దేశ రాజ్యాంగానికి దేశంలోని మెజారిటీ ప్రజలకు ప్రమాదకరంగా పరిణమించిన మోడీ ప్రభుత్వాన్ని బిజెపిని ఓడించాలనిజాగో (మేలుకో) తెలంగాణ- తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామీక వేదిక (టి ఎస్ డి ఎఫ్) ఆధ్వర్యంలో బస్సు యాత్రలో భాగంగా కోరుట్ల కొత్త బస్టాండు వద్ద రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి అకునూరి మరళి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ బస్సు యాత్రలో రాష్ట్ర ప్రజాస్వా మీ కా వేదిక కో కన్వీనర్ హనుమేష్, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, ప్రొపెసర్ లు కె.లక్ష్మినారయణ, ప్రొ”పద్మజాషా, నైనాల గోవర్ధన్ (తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక రాష్ట్ర సమన్వయకర్త, పులి కల్పన ,నిర్మల,స్వరూప, విద్యార్థి సంఘం నాయకుడు శ్రీకాంత్, కళాకారులు సౌజన్య, అంజి, బాలు, స్థానిక ప్రజాసంఘాల నాయకులు చింత భూమేశ్వర్, సుతారి రాములు, రాంబాబు, ఇలియాస్ ఖాన్, నయిమ్,మహ్మద్ షేక్,ఎస్ రాజయ్య, జాగర్ల రాజయ్య,శనిగారపు రాజేష్, మహేష్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన ఖమ్మంపల్లి తాజా మాజీ సర్పంచ్

సూర్య మంథని

మంథని నియోజకవర్గ ముత్తారం మండల ఖమ్మంపల్లి గ్రామ తాజా మాజీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సముద్రాల రమేష్ బిజెపిలో చేరారు.బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్, తమిళనాడు రాష్ట్రం సెంట్రల్ చెన్నై నియోజకవర్గం నుండి ఇటీవలే ఎంపీగా పోటీ చేసిన వినోద్ పి సెల్వం, బిజెపి పెద్దపల్లి జిల్లాఅధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి , చల్లా నారాయణ రెడ్డిలు సముద్రాల రమేష్ కు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గెలుపుకోసం తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా సముద్రాల రమేష్ పేర్కొన్నారు.

కాంగ్రెస్పార్టీ అభ్యర్థి గడ్డం వంశి కృష్ణ కే మామద్దతు

సూర్య మంథని

పెద్ద పల్లి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో ఉన్న గడ్డం వంశి కే మా మద్దతు అని పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ నాయకులు కోండ్ర శంకర్ మాదిగ, కొత్త పెల్లి దుర్గా ప్రసాద్ మాదిగ, వేల్పుల మల్లేష్ మాదిగలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య ఆదేశాల మేరకు రాష్ట్రంలో జరుగుతున్న పార్లమెంటరీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకే మా పూర్తి మద్దతు ఉంటుందని 17 స్థానాలలో పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం టి ఎం ఆర్పి ఎస్ ముందుండి పనిచేస్తుందని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి తో ఎమ్మార్పీఎస్ జాతీయ రాష్ట్ర ప్రతి నిధులు సమావేశమై నా సందర్భంలో ఎంపీ ఎన్నికల అనంతరం మాదిగ సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, కాంగ్రెస్పార్టీకి టి ఎమ్మార్పీఎస్ పూర్తిమద్దతు ఉంటుందనీ, గడిచిన 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ మాదిగలను మోసానికి గురిచేసి ఒక మంత్రి పదవి కూడా ఇవ్వకుండా వంచనకు గురి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ఎన్నికల సమయంలోనే వర్గీకరణ బిల్లును ప్రస్తావిస్తు ఓట్లు అడుగుతున్న బిజెపి పార్టీని, బిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టి ఎం ఆర్ పి ఎస్ నాయకులు కోరారు. ఈ సమావేశంలో నాయకులు కన్నూరి బాపు, కొయ్యల మొండి, కొయ్యల బాబు, అడ్డూరి లింగయ్య ,పల్లె రాజయ్య, లింగయ్య , పులి గంటి శంకర్, కొండ్ర మల్లేష్ తదితరుల్ను పాల్గొన్నారు.

గ్రామాల్లో బిఆర్ఎస్ నాయకుల ప్రచారం

సూర్య బీర్పూర్

పార్లమెంటు ఎన్నికలలో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కి మద్దతుగా బీర్పూర్ మండలం చిత్రవేని గూడెం,తాళ్ళ ధర్మారం గ్రామాల ఉపాధి హామీ కూలీలను బి ఆర్ ఎస్ నాయకులు శనివారం కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని బారి మెజారిటీతో గెలిపించి కేసిఆర్ కి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నారపాక రమేష్,మాజి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నల్ల మహిపాల్ రెడ్డి,యూత్ మండల అధ్యక్షుడు గాజర్ల రాంచందర్ గౌడ్,మాజి సర్పంచ్ చిక్రం మారుతి, గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల లక్ష్మణ్,సిడెం బిలాజీ రావు,పుడూరి సుధాకర్, నాయకులు చిక్రాం భీము, తొడసం బాదిరావు, కుడిమేత గంగారాం,బర్ల శ్రీనివాస్,అరికిళ్ల పోచయ్య, సదాల సంజీవ్,నల్ల గంగారెడ్డి,బద్ది భీమయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రు రమ సురేష్ రెడ్డి

సూర్య మంథని

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ తరపున మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమ సురేష్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. మంథని పట్టణంలోని పలు వార్డులలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఆమె మాట్లాడుతూ గౌరవ మంత్రి శ్రీధర్ బాబు గారికి శాసనసభ ఎన్నికల్లో ఏ విధంగా అయితే ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి శ్రీధర్ బాబు గెలుపుకు కృషి చేశారో అదే విధంగా ఎంపీ ఎన్నికల్లో సైతం పెద్దపెల్లి పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ జెండాను ఎగరవేసే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ కౌన్సిలర్లు వీకే రవి, కుర్ర లింగయ్య, వేముల లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీమ్ ఖాన్, పాపారావు, బండారి ప్రసాద్ పాల్గొన్నారు.

వడ దెబ్బ తగిలి ఎంఈఓ హఠాన్మరణం

- నివాళులు అర్పించిన చొప్పదండి, ధర్మపురి ఎమ్మెల్యేలు

సూర్య చొప్పదండి

ఎండపెల్లి మండల విద్యాధికారి, చొప్పదండి గ్రామస్తులు బత్తుల భూమయ్య వడ దెబ్బ తగిలి శనివారం ఉదయం హఠాన్మరనం చెందారు.భూమయ్య ఎండపెల్లి మండలం ఎంఈఓ గా పని చేస్తూనే 3 గ్రామాల ప్రత్యేక అధికారిగా,ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సైతం ఎన్నికల విధులు నిర్వహించుకొని వచ్చారు.కాగా ఎండలో తిరిగి వచ్చిన కారణం గా వీరేచనాలు అయి అనారోగ్యానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం వేకువ జామున ఆకస్మాతుగా క్రింద పడిపోయినట్లు, ఆసుపత్రి కి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.అందరితో ఎంతో గౌరవం గా, స్నేహ పూర్వకంగా మెదిలే భూమయ్య హఠాన్మరణం అందరిని కలిచి వేసింది. చొప్పదండి పట్టణంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. భూమయ్య కు భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు.

ఎమ్మెల్యే ల నివాళులు

బత్తుల భూమయ్య మృత్యు వార్త తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ధర్మపురి ఎమ్మెల్యే వడ్లురి లక్ష్మణ్ కుమార్ భూమయ్య స్వగృహం చేరుకొని పార్థివా దేహానికి నివాళులు అర్పించారు. మృతి గల కారణాలను తెలుసుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలియచేసారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ ఉన్నారు.

యాజమాన్యం కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలి

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి యాజమాన్యం కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలని ఏఐటియుసి నాయకులు అన్నారు. యాజమాన్య ఉత్పత్తి, ఉత్పాదకత పైననే దృష్టి సారించడం కాకుండా కార్మికుల ఆరోగ్యాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని షిఫ్ట్ సమయాలను తగ్గించాలని ఆర్జీ-3 డివిజన్ లో పలువురు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఏఐటీయూసీ అధ్యక్షులు సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ లు సింగరేణి సిఅండ్ఎండి బలరాం ని కలిసి షిఫ్ట్ సమయాలను తగ్గించే విధంగా మాట్లాడుతారని కార్మిక సోదరులకు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సెక్రెటరీ జూపాక రాంచందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డి టి రావు, ఫిట్ సెక్రటరీలు వెంకటస్వామి, కే రాజయ్య,ఎ.పోశం, ఎం వెంకటేశ్వర్లు, బాధె పోశం, వెంకటస్వామి, శ్రీనివాస్, సురేష్, రత్నం, మల్లేష్, అక్రమ్, వెంకన్న, శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు మరియు కార్మిక సోదరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫెయిల్ అయితే.... జీవితం పోయినట్టు కాదు

- పిల్లలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి - అవగాహన సదస్సులో కలెక్టర్ పమేలా సత్పతి

సూర్య, హుజురాబాద్

విద్యార్థులు పరీక్ష ఫెయిల్ కావడానికి అనేక కారణాలు ఉంటాయని, పరీక్ష ఫెయిల్ అయినంత మాత్రాన జీవితం అయిపోయినట్టు కాదని, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల మైనారిటీ గురుకుల కళాశాలలో హుజురాబాద్ డివిజన్ లో పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన సదస్సు విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల పదవ తరగతి పరీక్షలో విద్యార్థులు తప్పుతారని, దానినే పెద్ద విషయంగా సమాజం చూస్తుండడంతో వారు మరింత నిరుత్సాహానికి గురవుతారని ఆమె అన్నారు. జీవితంలో ప్రతి ఒక్కరికి ఎత్తు పల్లాలు ఉంటాయని, వాటి గురించి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు చెప్పాలని, అప్పుడే వారు ధైర్యం కోల్పోరని అన్నారు. పిల్లలకు మానసిక ధైర్యం పోకుండా చూసే బాధ్యత మనదేనని, వారు రేపటి భావి భారత పౌరులని ఆమె అన్నారు. హుజురాబాద్ డివిజన్ లో 90 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు చెందినవారు, 30 మంది వివిధ ప్రైవేట్ పాఠశాలల కు చెందిన వారు 10వ తరగతిలో ఫెయిల్ అయ్యారని, వారిని ప్రణాళిక బద్ధంగా చదివిస్తే ప్రత్యేక సప్లమెంటరీ పరీక్షల్లో వారు పాస్ అవుతారని ఆమె సూచించారు. పిల్లల్లో మానసిక స్థైర్యాన్ని నింపే బాధ్యత తల్లిదండ్రులది, ఉపాధ్యాయులదని ఆమె అన్నారు. ఇప్పటికైనా పిల్లల తల్లిదండ్రులు వారిని సూటిపోటి మాటలతో తిట్టడం కాకుండా ఎక్కడ దెబ్బ తిన్నావో అక్కడ నుండి మొదలు పెడితే పాస్ అవుతావని, వారికి తెలియజేస్తే వారు విజయం సాధిస్తారని అన్నారు. మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన వాళ్ల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని పరీక్ష ఫీజు కట్టేలా చర్యలు తీసుకోవడమే కాకుండా వారికి వచ్చే సందేహాలను తీర్చాలని సూచించారు. జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత తీసుకొని రావడమే తన లక్ష్యమని, ఇది అందరికీ లక్ష్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ రాజేశ్వరరావు, హుజురాబాద్ తహశీల్దార్ విజయ్ కుమార్, మండల విద్యాధికారులు కేతిరి వెంకట నరసింహా రెడ్డి, విడపు శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ నరసింహస్వామి, విద్యాశాఖ అధికారి కర్ర అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

ENTATION ON
RESULTS 2024

ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కు వినియోగించుకోవాలి

సూర్య, సెంటినరీ కాలనీ

ప్రజాస్వామ్య పద్ధతిలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సాంస్కృతిక కళా మండలి పెద్దపల్లి జిల్లా కళాకారులు పాటల రూపంలో వివరించారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం చె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామపంచాయతీ పరిధిలోని రాజాపూర్ గ్రామంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలని భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఓటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉపయోగించే ప్రజల చేతిలో ఆయుధమని సమర్థవంతమైన పాలకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని పాట మాట రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు జనగామ రాజనర్సు,ఈదునూరి పద్మ, కోండ్ర వెంకన్న గౌడ్, సలెంద్ర రాజన్న,ఇల్లందుల మల్లేష్, బుర్ర శంకర్ గౌడ్, దీకొండ శ్రావణ్, కన్నూరి రేణుక, జిన్న రమా, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

సూర్య, వీణవంక

వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో గత పది రోజుల క్రితం నిరుపేద కుటుంబానికి చెందన తోట కొమురయ్య అనారోగ్యంతో మరణించారు. ఆ కుటుంబానికి ఆసరాగా 50 కిలోల బియ్యంను శనివారం కొమ్మిడి రాకేష్ రెడ్డి తన అనుచరుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల కొండాల్ రెడ్డి, కంకణాల జగన్ రెడ్డి, ఏడెల్లి సురేందర్ రెడ్డి, నల్లగొని శ్రీనివాస్, ధాగు రాజిరెడ్డి, పురంశెట్టి సురేందర్, కొయ్యడ మల్లయ్య, ఆరెపల్లి సదయ్య, తోట తిరుపతి, కంపెల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన కొమ్మిడి రాకేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

గులాబీ తీర్థం పుచ్చుకున్న విజయలక్ష్మి

సూర్య-గోదావరిఖని:

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు చంద్రశేఖర్ దూబే కు చెందిన ఐఎన్టీయుసి ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు రాపెల్లి విజయలక్ష్మి కి శనివారం బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు శనివారం లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా మంచిర్యాలలో జరిగే రోడ్ షోలో పాల్గొనేందుకు వెళ్తున్న కేసీఆర్ విజయలక్ష్మి కి గోదావరిఖనిలో కండువా కప్పి కొప్పుల ఈశ్వర్ గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్టీయూసీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిన విజయలక్ష్మి మీడియాతో మాట్లాడుతూ తాను, తన కుటుంబం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ సముచితమైన గుర్తింపు లేకపోవడంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని, ప్రజలను అధోగతి పాలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే ఎన్నికల్లో ఓడించేందుకు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించిన పోరాట యోధుడు కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం తనకు ఎంతో సంతోషంగా ఉందని, 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని స్పష్టం చేశారు. విజయలక్ష్మి వెంట గుంపుల లక్ష్మి, రేఖ ఉన్నారు.

ఆసుపత్రికి వాటర్ ఫ్రిడ్జ్ ను అందించిన బిరుదు కుటుంబం

సూర్య ఓదెల

ఓదెల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు కీర్తిశేషులు బిరుదు రాజమల్లు గారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు వాటర్ ఫ్రిడ్జ్ నీ పేషంట్ ల కోసం ఆసుపత్రికి అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఏఎంసీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ రాజమల్లు పెద్దపల్లి ప్రాంత ప్రజలకు ఎనలేని సేవలు చేశారని వారు మరణించిన తర్వాత కూడా వారి కుటుంబ సభ్యులు సేవా గుణంతో వారి ఆశయాలను కొనసాగిస్తున్నారని, వారికి ఓదెల మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, పిట్టల రవి ,లక్ష్మారెడ్డి, కందుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కి మద్దతు ప్రకటించిన కరీంనగర్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ కు కరీంనగర్ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం శనివారం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా సంఘం నేతలు విశ్వకర్మ యోజన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ రంగు భాస్కరాచారి, విశ్వబ్రాహ్మణుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల చారి,విశ్వకర్మ కౌశల్ యోజన జిల్లా కన్వీనర్ రాజ బ్రహ్మచారి , ఇతర నేతలు కరీంనగర్లోని ఎంపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. దశాబ్దాలుగా విశ్వకర్మ లను అనేక రాజకీయ పార్టీలు వారి స్వార్థం కోసమేవినియోగించు కున్నారని , ఆర్థికంగా రాజకీయంగా విశ్వకర్మల అభివృద్ధికి ఏ రాజకీయ పార్టీ కృషి చేయలేదన్నారు. కానీ కేంద్రంలోని బిజెపి మోదీ ప్రభుత్వం విశ్వకర్మల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు.చేతి వృత్తుల వారికి ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. బృహత్ ప్రణాళికతో నిరుపేద విశ్వ కర్మ ల కోసం మోదీ ప్రభుత్వం విశ్వకర్మ యోజనపథకాన్నితీసుకొచ్చిందన్నారు.విశ్వకర్మ యోజన పథకం కింద ఎంపిక కాబడిన వారికి ట్రైనింగ్ తో పాటు ఆర్థిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వంఅందించిచేయూతనిస్తుందన్నారు. బ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు పాముల పర్తి పర్తి వేణుగోపాల చారి , జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదారం శ్రీనివాస్, విశ్వకర్మ యోజన కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ రంగు భాస్కరాచారి, బీజేపీ ఓబీసి వైస్ ప్రెసిడెంట్ ,మియాపురం లక్ష్మణ చారి, విశ్వకర్మ కౌశల్ యోజన జిల్లా కన్వీనర్ మంచిర్యాల రాజ బ్రహ్మచారి ,జిల్లా ఉపాధ్యక్షుడు శానా గుండా నరేష్, శ్రీరామోజు రామూర్తి ,రుద్రో జు లక్ష్మణాచారి గారు, గర్రెపల్లి శ్రీనివాస్ ,గొల్లపల్లి సదాచారి నందగిరి బలరాం,ఉదార%శ్రీ% కనక చారి, అన్నాజి సదానందం, శ్రీమంతుల శ్రీనివాస్ ,పాముల పార్థి దయ సాగర్ ,గుగ్గిళ్ల చంద్రమోళీ ,శానా కొండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

లారీల కొరతతో రైతులు ఆందోళన

సూర్యకోనరావుపేట

లారీల కొరతతో కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం బస్తాలు పేరుకు పోయాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో కొలనూరు సింగిల్ విండో ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గత వారం రోజులుగా లారీలు రాకపోవడంతో సెంటర్లో 1500 ధాన్యం బస్తాలు నిల్వ ఉన్నాయని, సంబంధిత సెంటర్ నిర్వాహకులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని రైతులు వాపోతున్నారు.జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మిల్లులలో వెంటవెంటనే ఆన్ లోడ్ చేసేలా చర్యలు తీసుకొని లారీల కొరత లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జగిడి బాపురెడ్డి, కొమ్ము శేఖర్,గంగుల ఎల్లయ్య,ఆసరీ వెంకటేశం,జాప నాగయ్య,వెంగలి వెంకన్న,నాగుల రాజు,దుంద్రపల్లి లింగయ్య,పల్లపు లచ్చయ్య, శ్రీనివాస్,బక్కయ్య,లక్ష్మీరాజం,ప్రశాంత్,రైతులు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ లో చేరిక

సూర్య బోయినపల్లి

బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన చిక్కాల శ్రీనివాస్ రావు, మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరగా కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

తప్పుడు రిజిష్ట్రేషన్ చేసిన కేసులో ఇద్దరి అరెస్ట్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

అప్పుగా డబ్బు తీసుకుని తిరిగిఇవ్వకపోవడమే గాక , అట్టి డబ్బులకు గాను వేరొకరికి చెందిన ఇంటి స్థలాన్ని అసలు యజమానికి బదులుగా తప్పుడు వ్యక్తిని ప్రవేశ పెట్టి అతని ద్వారా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన కేసులో ఇద్దరిని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినారు.వివరాల్లోకి వెళితే గంప రమాదేవి, స్వగ్రామం మంగలపల్లి, రామగిరి మండలము, పెద్దపల్లి జిల్లా. బ్రతుకుదెరువు నిమిత్తము కరీంనగర్ లో 2013-2018 వరకు కిరాణం షాపు పెట్టుకుని నివసించామని, ఆ సమయములో మా గ్రామానికి చెందిన దేవసాని శ్రావణ్ కుమార్, తన బంధువైన గుంటుకల తిరుపతికి రూ.. 2,00,000/- రూపాయలు అప్పు కావాలని అడిగాడని, నేను తిరుపతికి 2014 సంవత్సరములో రూ. 2,00,000/- అప్పు ఇచ్చినానని, ఒక సంవత్సరము వరకు తిరిగి ఇస్తానన్నాడని కాని తిరిగి డబ్బులు ఇవ్వలేదు. నేను శ్రావణ్ కుమార్, తిరుపతిలను డబ్బులు ఇవ్వమని ఒత్తిడిచేయగా దేవసాని శ్రావణ్ కుమార్, గుంటుక తిరుపతి (కరీంనగర్) లు తీగలగుట్టపల్లె శివారులో సర్వే నెం. 252 లో ప్లాట్ నెం. 8 విస్తీర్ణము 248 చదరపు గజముల గల భూమి కలదని ఇట్టి భూమి పటేల్ సుధీర్ తండ్రి మల్లారెడ్డి, నివాసము విద్యానగర్, కరీంనగర్ పేరున కలదని, ఇట్టి భూమిని కొనుగోలు చేయమని చెప్పగా నేను వారి మాటలు నమ్మి ఇట్టి భూమికిగాను రూ॥ 15,00,000/- (అక్షరాల పదిహేను లక్షల రూపాయలకు) మాట్లాడుకున్నాను. ఇట్టి భూమిని పటేల్ సుదీర్ తో రిజిస్ట్రేషన్ చేపిస్తానని గుంటుక తిరుపతి చెప్పినాడని నేను ఇట్టి విషయాన్ని నమ్మి దెవసాని శ్రావణ్ కుమార్, గుంటక తిరుపతిలకు నేను వారికి అప్పుగా ఇచ్చిన 2లక్షల రూపాయలు ఆపుకుని మిగిలిన మొత్తం రూ 13,00,000/- ముట్టజెప్పినాను. తర్వాత తేది:- 14/02/2017 నాడు రిజస్ట్రేషన్ ఉండగా శ్రావణ్ కుమార్ మరియు గుంటుక తిరుపతి లు పటేల్ సుదీర్ కి బదులుగా రాంనగర్ కు చెందిన పోరండ్ల శ్రీనివాస్ ను అట్టి భూమి అసలు యజమానైన పటేల్ సుదీర్ గా చూపించి తప్పుడు రిజిస్ట్రేషన్ చేపించారని బాధితురాలు పేర్కొంది. ఇదిలా ఉండగా 2021లో నా ప్లాటులో బేసిమెంట్ కట్టుకుందామని వెళ్ళగా అక్కడకు భోగ నవీన్ అను వ్యక్తి వచ్చి ఇది నా ఫ్లాట్ అని మాకు తన డాక్యుమెంట్లు చూపించినాడు. అందులో పటిల్ సుధీర్ అమ్మినట్లుగా ఉంది. కాని ఫోటోలో ఉన్న వ్యక్తి ఇద్దరి డాక్యుమెంట్లలో వేరువేరుగా ఉన్నారు. అప్పుడు మేము విచారించగా శ్రావణ్ మరియు తిరుపతిలు మమ్ములను మోసము చేయాలనే ఉద్దేశ్యములో పోరండ్ల శ్రీనివాస్ ను తీసుకొనివచ్చి సుదీర్ పటిల్ గా చూపించి మాకు తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారని మోసం చేసారని తెలిసిందని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ , బాధితురాలు ఫిర్యాదులో తెలిపిన విషయాలు నిజమేనని తేలినందున ఇద్దరిపై ఐపీసీ 419, 420, 467, 468,506, 471 120-బి %తీ/ష% 34 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరచగా కేసును పరిశీలించిన గౌరవ మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా ని కరీంనగర్ ఏ ప్రదీప్ కుమార్ నిందితులిద్దరినీ కరీంనగర్ జైలుకు తరలించారు.

కాంగ్రెస్ లో చేరిన చల్లూరు విశ్వబ్రాహ్మణులు

సూర్య, వీణవంక

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన 20 విశ్వబ్రాహ్మణ కుటుంబాలు, హుజురాబాద్ విశ్వకర్మ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ ఉదారపు నరసింహ చారి ఆధ్వర్యంలో శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ నివాసంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి మహిళల కార్యకర్తలను ఆహ్వానించారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, అలాగే విశ్వబ్రాహ్మణుల సమస్యలను తీర్చే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ ఉందని, నిరుపేదలను గుర్తించి వారికి రావాల్సిన సంక్షేమ పథకాలను, అందించే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎప్పుడు ముందుంటారని అన్నారు. నిరుపేదలు ఎప్పుడు అధైర్యపడవద్దని, మీకు ఎల్లప్పుడు ఎలాంటి ఆపద వచ్చిన, మీకు అండగా కాంగ్రెస్ పార్టీ, మేము ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ విజయ్ కుమార్, అతిధి దెవలపర్స్ అధినేత కోమ్మిడి రాకేష్ రెడ్డి, చల్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు కుమారస్వామి, మధుసూదన్, చల్లూరు విశ్వకర్మ విలేజ్ ప్రెసిడెంట్ పరిపూర్ణ చారి, రామ్మూర్తి, శ్రీనివాస్, సదానందం, సాయి కృష్ణ, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

- ఇంటికి వెళ్లి గురును సన్మానించిన పూర్వ విద్యార్తులు

సూర్య కొడిమ్యాల

కరీంనగర్ జిల్లా మానకొండూరు ప్రభుత్వ పాఠశాలలో 1974లో ఎస్ఎస్సి చదువుకున్న విద్యార్థులు గత నెల 28న పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయుడు అనారోగ్యంతో ఇంటి వద్దనే ఉండిపోవడంతో శనివారం స్టూడెంట్లంతా కలిసి అతని ఇంటికి వెళ్లి సన్మానించిన సంఘటన చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూరు గ్రామానికి చెందిన పైడిపల్లి రంగారావు మానకొండూరు హై స్కూల్ ల్లో ఉపాధ్యాయునిగా పనిచేశారు. ఆరోగ్యం సహకరించక పోవడంతో స్టూడెంట్లు గురువారం ఇంటికి వచ్చి శాలువాతో సన్మానించారు.

ప్రెస్ క్లబ్ తంగళ్లపల్లి

బీఎస్పీ పార్టీకి మూకుమ్మడి రాజీనామాలు

సూర్య తంగళ్లపల్లి

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు గుండు ప్రేమ్ కుమార్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు.గుండు ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఏర్పడిన రాజకీయ పరిణామాల దృష్ట్యా రాజ్యాంగానికి ముప్పు పొంచి ఉందనే కారణంతో బిఎస్పికి మూకుమ్మడి రాజీనామా చేస్తున్నామని. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలతో భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే తప్పనిసరిగా రాష్ట్రీయ పార్టీలు రాజ్యాంగానికి రక్ష కల్పిస్తాయని భావించి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో.. సిరిసిల్లను ఎంతో అభివృద్ధి చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ నాయకత్వంలో ముందుకు వెళ్లడానికి నిర్ణయించుకున్నట్లు, రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షునికి అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ రోజు పెద్ద ఎత్తున సిరిసిల్ల తెలంగాణ భవన్ లో కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీగా గెలిపిస్తే సామాజిక న్యాయం చేస్తా.

- స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాస్

సూర్య-పెద్దపల్లి టౌన్

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి ఎంపీగా గెలిపిస్తే సామజిక న్యాయం చేస్తానని స్వతంత్ర అభ్యర్థి పంతుకాల శ్రీనివాస్ తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే, కాన్షీరాం ఆశాయాలకు అనుగుణంగా బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సేవ చేస్తానని పేర్కొన్నారు. ప్రస్థుత పాలకులు ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కి, రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఈసారి ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న తన బిస్కట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. సమావేశంలో ఉస్మానియా విద్యార్థి ఉద్యమ వేదిక, బహుజన జెఎసి నాయకులు కంచర్ల బద్రి, సంజయ్ వేల్పుల పాల్గొని పంతుకాల శ్రీనివాస్ కు మద్దతు ప్రకటించారు. బహుజన కళాకారులు శ్రీనివాస్ కు ప్రచారం చేస్తామని తెలిపారు.

వడదెబ్బతో మహిళ మృతి

సూర్య ,హుజురాబాద్ రూరల్

హుజురాబాద్ మండలం కందుగులకు గ్రామానికి చెందిన బొల్లబోయిన వనమాల(45) అనే దినసరి కూలి శనివారం వడదెబ్బతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.. ఆమె పండించిన వరి ధాన్యాన్ని ఆరబెట్టేందుకు వెల్లినట్లు చెప్పారు. సాయంత్రం ఇంటికి వచ్చిన వనమాల అస్వస్థతకు గురి కావడంతో 108 అంబులెన్స్ కు సమాచారాన్ని అందించినట్లు తెలిపారు. గ్రామాన్ని చేరుకున్న 108 సిబ్బంది వనమాలను పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. మృతురాలి భర్త శ్రీనివాస్ హమాలి కార్మికుడు. మృతురాలికి కుమార్తె, కుమారుడు ఉన్నారు

ఓటు పై అవగాహన కార్యక్రమం

సూర్య, సెంటినరీ కాలనీ

కమాన్పూర్ మండలంలో సిద్ది పల్లి , బుర్రకాయపల్లి, శాలపల్లి, పెంచికలపేట్, నాగారం గ్రామ పంచాయతీల్లో శనివారం ఉపాధి హామీ కూలీలకు మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయ అరుణ, ఫైనాన్షియల్ లిటరసీ ఎస్. సంధ్య మాట్లాడుతూ ఓటు యొక్క ప్రాముఖ్యత, మహిళ హక్కులు , చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. మహిళలు లింగ వివక్షత లేకుండా మహిళా సాధికారత కేంద్ర దిశగా ముందుకు సాగాలని, బేటి బచావో బేటి పడావో ముఖ్య ఉద్దేశం వివరిస్తూ బాల్యవివాహాలను అరికట్టాలని, పోక్సో చట్టం, పిసిపిఎన్ డిటి, మరియు గృహ హింస చట్టం, పనిచేసే చోట లైంగిక వేధింపుల చట్టం, హెల్ప్ లైన్ నెంబర్స్, సఖి కేంద్రం సేవలు, మరియు మహిళలకు లబ్ధి చేకూరే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కూలీలతో ఓటర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఉపాధి హామీ కూలీలకు ఒరాస్ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో: ఎంపీఓ శేషయ్య సూరి, పంచాయతీ కార్యదర్శి వికాస్ కుమార్, సీనియర్ మేట్ హరీష్, ఉపాధి హామీ కూలీలు మొదలైన వారు పాల్గొన్నారు.

దేశ రాజ్యాంగానికి ప్రమాద కరంగా పరిణమించిన మోడీనీ ఓడించండి

సూర్య -కోరుట్ల

దేశ రాజ్యాంగానికి దేశంలోని మెజారిటీ ప్రజలకు ప్రమాదకరంగా పరిణమించిన మోడీ ప్రభుత్వాన్ని బిజెపిని ఓడించాలనిజాగో (మేలుకో) తెలంగాణ- తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామీక వేదిక (టి ఎస్ డి ఎఫ్) ఆధ్వర్యంలో బస్సు యాత్రలో భాగంగా కోరుట్ల కొత్త బస్టాండు వద్ద రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి అకునూరి మరళి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ బస్సు యాత్రలో రాష్ట్ర ప్రజాస్వా మీ కా వేదిక కో కన్వీనర్ హనుమేష్, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, ప్రొపెసర్ లు కె.లక్ష్మినారయణ, ప్రొ"పద్మజాషా, నైనాల గోవర్ధన్ (తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక రాష్ట్ర సమన్వయకర్త, పులి కల్పన ,నిర్మల,స్వరూప, విద్యార్థి సంఘం నాయకుడు శ్రీకాంత్, కళాకారులు సౌజన్య, అంజి, బాలు, స్థానిక ప్రజాసంఘాల నాయకులు చింత భూమేశ్వర్, సుతారి రాములు, రాంబాబు, ఇలియాస్ ఖాన్, నయిమ్,మహ్మద్ షేక్,ఎస్ రాజయ్య, జాగర్ల రాజయ్య,శనిగారపు రాజేష్, మహేష్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపిలో చేరిన ఖమ్మంపల్లి తాజా మాజీ సర్పంచ్

సూర్య మంథని

మంథని నియోజకవర్గ ముత్తారం మండల ఖమ్మంపల్లి గ్రామ తాజా మాజీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సముద్రాల రమేష్ బిజెపిలో చేరారు.బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్, తమిళనాడు రాష్ట్రం సెంట్రల్ చెన్నై నియోజకవర్గం నుండి ఇటీవలే ఎంపీగా పోటీ చేసిన వినోద్ పి సెల్వం, బిజెపి పెద్దపల్లి జిల్లాఅధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి , చల్లా నారాయణ రెడ్డిలు సముద్రాల రమేష్ కు బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గెలుపుకోసం తన వంతు శాయశక్తుల కృషి చేస్తానని ఈ సందర్భంగా సముద్రాల రమేష్ పేర్కొన్నారు.